

మన మహతి న్యూస్

సత్యం... సమగ్రత... సమాజం కోసం...

నిజమైన వార్తలు | నిర్భీక విశ్లేషణ | ప్రజల గొంతుక



ఎడిటర్ :డాక్టర్. ప్రకాష్ జాదవ్ | ఆదివారం అక్టోబర్ 25, 2026 | సంపుటి : 01 సంచిక : 251 | పేజీలు 8 వెల-5/-MANAMAHATINEWS.COM

ఎన్నికల్లో హింసకు వైసీపీనే కారణం.. రాష్ట్ర ప్రతిష్టను దెబ్బతీసే కుట్రలు..!

2024లో ప్రజలు చారిత్రాత్మక విజయాన్ని అందించారు

ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికల వేళ పలు ప్రాంతాల్లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.. అయితే ఆ హింసపై ఆరోపణలు, విమర్శల పర్వం కొనసాగుతూనే ఉంది.. ఈ నేపథ్యంలో స్థానిక ఎన్నికలు, శాంతిభద్రతలు, రాష్ట్ర అభివృద్ధి అంశాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర ఎన్నికల అధికారి సైతం రక్షణ కల్పించాలని అడగాల్సిన పరిస్థితి వచ్చిందంటే రాష్ట్రంలో గతంలో ఎలాంటి పరిస్థితులు ఉండేవో అర్థం చేసుకోవచ్చని అన్నారు.

2లో▸

ఇన్ఫోసిస్ లాభం రూ.7,823 కోట్లు

2026-27లో 20,000 ప్రాంగణ నియామకాలు

మధ్యంతర డివిడెండు రూ.26

ఆదాయ అంచనాల్లో కోత

కృత్రిమ మేధ (ఏఐ) విభాగాదాయం మొత్తం ఆదాయాల్లో 10.5 శాతానికి చేరింది. త్రైమాసికం వారీగా ఇందులో 29% వృద్ధి లభించింది. కంపెనీలు భారీ ఎత్తున ఏఐని అందిపుచ్చుకునే దిశగా అడుగులు వేస్తుండడం ఇందుకు కారణం. ముఖ్యంగా సైబర్ సెక్యూరిటీ అతి పెద్ద అవకాశంగా మారింది.

2లో▸

స్వామి చిన్మయానంద ఏఐ రూపంతో ప్రధాని మోదీ సంభాషణ

"1993లో నేను కలిసిన వ్యక్తి నేడు ప్రధానిగా దేశానికి సేవలందించడం ఆనందంగా ఉంది.

2లో▸

దిల్లీలో 'చిన్మయ అమృత్ మహోత్సవ్ గ్లోబల్ సమ్మేళన్'ను ప్రధాని నరేంద్ర మోదీ శుక్రవారం ప్రారంభించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ఏఐ ఆధారిత త్రీడీ హోలోగ్రఫిక్ డిజిటల్ రూపంలో కనిపించిన స్వామి చిన్మయానందతో ప్రధాని సంభాషించారు. మీకు ప్రసాదంగా శ్రీఖండ్ అందించాలని భక్తులకు చెప్పా. దాన్ని తినండి. ఈరోజు ఉపవాసం ఉన్నానని మాత్రం చెప్పకండి" అని స్వామి అనగా మోదీ నవ్వుతూ స్పందించారు. "నా నవరాత్రి ఉపవాసాలు ముగిశాయి. శ్రీఖండ్‌ను తప్పక స్వీకరిస్తాను.

థాంక్యూ విజయ్..: కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు పోస్ట్

విజయ్‌కి ధనుష్ పోటీ కాదు పౌర విమానయానశాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్‌కు కృతజ్ఞతలు చెప్పారు.

పశ్చిమాసియా ఘర్షణలతో ముడిచమురు ధరలు మండిపోతున్నాయి. దాంతో పెట్రోల్, డీజిల్‌తో పాటు ఏవియేషన్ టర్బైన్ ఫ్యూయల్ ధరలు కూడా పెరుగుతున్నాయి. దీంతో విమానయాన సంస్థలు పెంచే ధరల భారం ప్రయాణికులపై పడుతోంది. ఈ నేపథ్యంలో విజయ్ ప్రభుత్వం ఏటీఎఫ్‌పై వ్యాట్‌ను గణనీయంగా తగ్గించింది. దీనిపైనే ఆయనకు కేంద్రం అరుదైన ప్రశంస దక్కింది."తమిళనాడు ప్రభుత్వ నిర్ణయాన్ని అభినందిస్తున్నారు. విమానయాన రంగానికి ఇది మేలు చేసే చర్య. విజయ్ ..

2లో▸

కన్నెపల్లి నుంచి నీరు ఎత్తిపోయాలని అవగాహన లేకుండా మాట్లాడుతున్నారు

మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి

వివరాలు 2 లో..

కేసీఆర్ పాలనలో ఇరిగేషన్ ప్రాజెక్టులను సర్వనాశనం చేశారని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి విమర్శించారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.

"ఎల్‌నినో వల్ల ప్రజలు పడుతున్న ఇబ్బందులకు కారణం బీఆర్ఎస్ ప్రభుత్వమే. రాష్ట్ర ప్రజల కష్టాలకు కారణమైన వారే ప్రస్తుతం అబద్ధాలు చెబుతున్నారు. కేవలం కమీషన్ల కోసమే కాళేశ్వరం ప్రాజెక్టును కట్టారు. బీఆర్ఎస్ పాలనలోనే మేడిగడ్డ బ్యారేజ్ కూలిపోయింది. కేసీఆర్ తీరు వల్ల రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరిగింది. 2025 ఏప్రిల్‌లో మేడిగడ్డపై ఎన్‌డీఎస్‌ఏ తుది నివేదిక ఇచ్చింది. మేడిగడ్డ తరహాలోనే అన్నారం, సుందిళ్లలోనూ పరిస్థితి ఉందని చెప్పింది. ఎన్‌డీఎస్‌ఏ తుది నివేదిక ప్రకారం మూడు బ్యారేజీలను ఖాళీ చేయాలని నిర్ణయించాం. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్లలో నీరు నిలుపవద్దని ఎన్‌డీఎస్‌ఏ తుది నివేదిక చెప్పింది.

నాలుగు పట్టణ స్థానిక సంస్థల్లో ముగిసిన నామినేషన్ల గడువు

.

అమరావతి: ఏపీలో నాలుగు పట్టణ స్థానిక సంస్థలకు నామినేషన్ల స్వీకరణ గడువు ముగిసింది. రెండు మున్సిపల్ కార్పొరేషన్లు, 2 మున్సిపాలిటీలకు ఇచ్చిన 48 గంటల అదనపు సమయం పూర్తయింది. సుప్రీంకోర్టు ఆదేశాలతో ఆయా స్థానాలకు రాష్ట్ర ఎన్నికల సంఘం అదనపు సమయం ఇచ్చిన సంగతి తెలిసిందే. తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్‌లో 18, కడప మున్సిపల్ కార్పొరేషన్‌లో 11 వార్డులకు, రాజంపేట మున్సిపాలిటీలో 11, మైదుకూరు మున్సిపాలిటీలో మొత్తం వార్డుల్లో నామినేషన్లు దాఖలయ్యాయి.

తెలంగాణకు సూపర్ ఎల్ నినో ముప్పు.. డిప్యూటీ సీఎం భట్టి కీలక విజ్ఞప్తి

మిగతాది 2లో

- రాజకీయాలకు అతీతంగా సహకరించాలని భట్టి పిలుపు
- 71 శాతం చెరువుల్లో తగ్గిన నీటిమట్టాలు
- 20,018 మెగావాట్లకు చేరిన విద్యుత్ డిమాండ్
- నీటిని పొదుపుగా వాడాలని ప్రజలకు విజ్ఞప్తి
- రాజకీయ విమర్శలు పక్కనపెట్టి ప్రభుత్వానికి సహకరించాలి
- క్షీణిస్తున్న నీటి వనరులు.. ఏడాదిపాటు సరిపడా ఆహార నిల్వలు

సంపాదకీయం

ఓటు హక్కు తొలగింపు చిన్న విషయమా?

ఓటర్ జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) ప్రక్రియ కోట్లాది వయోజన భారతీయుల ఓటుహక్కు తొలగింపునకు దారితీసిందా? భారీ స్థాయిలో ఓటుహక్కు రద్దుపై వెల్లువెత్తిన విమర్శలను కొట్టివేస్తూ... చిన్న విషయంపై పెద్ద రభస చేస్తున్నారని అర్థశాస్త్ర విజ్ఞుడు సుర్జిత్ భల్లా విమర్శలు చేస్తున్న దృష్ట్యా పై ప్రశ్నను మరింత నిశితంగా తర్కించవలసిన అవసరమున్నది.ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ ప్రారంభం కాకముందు ఉన్న ఓటర్ జాబితాల నుంచి పేర్ల తొలగింపుల పైనే 'సర్' చర్చలన్నీ ప్రధానంగా జరుగుతున్నాయి. సర్ పూర్వపు ఓటర్ జాబితాల నుంచి 13.3 కోట్ల పేర్లను తొలగించడమే భారీ స్థాయి ఓటుహక్కు రద్దునకు రుజువు అని ఈ విమర్శకులు ప్రస్తావిస్తున్నారు. అయితే గత ఓటర్ జాబితాలలో పేర్లు అత్యధికంగా ఉన్నాయని తొలగించిన పేర్లు అన్నీ ఓటర్ నమోదులో లేనివారు, వేరే ప్రాంతాలకు వెళ్లినవారు, మరణించినవారు, ఒకే పేరు రెండుసార్లు ఉన్నవారివేనని సర్ మద్దతుదారులు ప్రతిస్పందిస్తున్నారు. నిజానిజాలు ఏమిటి? భారత ఎన్నికల సంఘం రూపొందించిన సర్ తుది జాబితాలు సరైనవేనని విశ్వసనీయ తనిఖీతో ధ్రువీకరించడం జరగకపోవడంతో వాటిపై గందరగోళం, వివాదాలు నెలకొన్నాయి. అయితే సర్ ఫలితాలను మూల్యాంకనం చేసేందుకు ఒక వివేకవంతమైన పద్ధతి ఉన్నది. సర్ తుది ఓటర్ జాబితాలను ఓటుహక్కుకు అర్హత ఉన్న వయోజన జనాభా అధికారిక అంచనాలతో పోల్చిచూడడం ద్వారా సర్ నిష్పాక్షికతను తెలుసుకోవచ్చు. నిజానికి ఈసీఐ సైతం ఓటర్ జాబితాలను మూల్యాంకనం చేసేందుకు అధికారిక వయోజన జనాభా అంచనాలను ఒక ప్రమాణంగా తీసుకుంటున్నది. కోట్లాది వయోజనుల ఓటుహక్కును రద్దు చేశారన్న ఆరోపణ సమర్థనీయమైనదేనని సర్ తుది ఓటర్ జాబితాలు, వయోజన జనాభా అంచనాల తులనాత్మక పరిశీలన స్పష్టం చేసింది. అంతేకాదు తుది జాబితాలలో పేర్లు లేనివారి సంఖ్యపై ఒక కచ్చితమైన అభిప్రాయానికి రావడానికి కూడా అది తోడ్పడింది.సర్ ప్రక్రియ ప్రథమ, ద్వితీయ దశలు అమలయిన తొమ్మిది రాష్ట్రాలలో తుది జాబితాలలోని మొత్తం ఓటర్ల సంఖ్య ఆ రాష్ట్రాలలోని సమస్త వయోజన జనాభా అంచనాలకు 7 కోట్ల కంటే తక్కువగా ఉన్నది. దాదాపు 12శాతం వయోజనులను తుది జాబితాల నుంచి మినహాయించారు. ఒక్క ఉత్తరప్రదేశ్‌లోనే 2.8 కోట్ల మంది ఓటర్లను తొలగించారు. యూపీలో ఇలా ఓటు హక్కు కోల్పోయినవారు మొత్తం వయోజన జనాభాలో 17శాతానికంటే అధికం. ఈ తొమ్మిది రాష్ట్రాలలో సగటు తొలగింపుల రేటు 12శాతం దేశవ్యాప్తంగా మొత్తం తొలగింపులకు కూడా సూచకమయితే తుది ఓటర్ జాబితాలలో లేనివారు దాదాపు 12 కోట్ల మందిగా ఉంటారు. మూడో దశ సర్ ధోరణులను పరిగణనలోకి తీసుకుంటే వాస్తవ సంఖ్య మరింత అధికంగా ఉండవచ్చు. హిమాచల్‌ప్రదేశ్, జమ్మూ--కశ్మీర్ మినహా మిగతా రాష్ట్రాలు అన్నిటికీ ముసాయిదా సర్ జాబితాలను విడుదల చేశారు. ముసాయిదా జాబితాలలోనే తొలగింపులు సర్ మూడో దశలో మరింత అధికంగా ఉన్నాయి. మొదటి రెండు దశల ముసాయిదా జాబితాలను సరిదిద్దిన విధంగానే మూడో దశ జాబితాలలోనూ మార్పులు చేయడం జరగవచ్చని భావిద్దాం. అయినప్పటికీ అఖిల భారత స్థాయిలో సర్ అనంతర తుది ఓటర్ జాబితాలలో ఉండే పేర్లు ఇంచుమించు 87.8 కోట్లుగా ఉండగలవని రాహుల్ శాస్త్రి అంచనా వేశారు.భారతదేశ ప్రస్తుత వయోజన జనాభా 101.6 కోట్లు. అంటే ఓటు హక్కుకు అర్హులైన దాదాపు 14 కోట్లమంది తుది జాబితాల నుంచి జారిపోయారు. వయోజన జనాభా పరిమాణం, ఓటర్ జాబితాల మధ్య ఉన్న వ్యత్యాసాన్ని సుర్జిత్ భల్లా అంగీకరిస్తూనే, ఈ తేడా ఓటుహక్కు తొలగింపులను సూచించదని వాదిస్తున్నారు. ఓటర్ జాబితాలలోని మొత్తం ఓటర్ల సంఖ్య వయోజన జనాభా సంఖ్యతో సరిసమానంగా ఉండి తీరాలని ఏమీ లేదని ఆయన వాదన. 2024లో ఓటుహక్కుకు అర్హమైన వయసుకు వచ్చిన వారిలో ఎంతోమంది ఓటరుగా నమోదు చేయించుకునేందుకు శ్రద్ధ చూపలేదని, ఇటువంటి అలక్ష్యపరులు ఆ ఏడాది మొత్తం వయోజనులలో 7.5శాతంగా ఉన్నారని భల్లా చెబుతున్నారు. మిగిలిన జనాభాలోనూ ఇటువంటి తక్కువ నమోదును మరో 1శాతం మేరకు కలుపుకుంటే సాధారణంగా వాటిల్లే లోటు 8.5శాతంగా ఉండగలదని ఆయన నిర్ధారిస్తూ, ఈ 8.5శాతం పరిమితి కంటే ఎక్కువ ఉంటేనే, దానిని మితిమీరినదిగా, న్యాయ విరుద్ధమైనదిగా పరిగణించాలనేది సుర్జిత్ భల్లా వాదన.

సుర్జిత్ భల్లాతో మేము విభేదిస్తున్నాం. ఇవీ మా కారణాలు: మొదటిది-- భారతదేశంలో ఓటర్ గుర్తింపు కార్డు ఒక ముఖ్యమైన డాక్యుమెంటు. ఈ గుర్తింపు కార్డును కలిగి ఉండేందుకు ఇంచుమించు ప్రతి వయోజనుడూ ఆరాటపడుతున్నాడు. ఓటర్ గుర్తింపు కార్డు లేని పక్షంలో ప్రభుత్వ వ్యవస్థల నుంచి అందే వివిధ సేవలను కోల్పోవాల్సి వస్తుంది. ఓటుహక్కుకు అర్హమైన వయసు వచ్చినవారు స్వచ్ఛందంగా ఓటరుగా నమోదు చేయించుకునేందుకు శ్రద్ధ చూపకపోవడమనేది ఒక సాధారణ పరిణామంగా ఈసీఐ సైతం చూడడం లేదు. ఓటర్ల నమోదు అనేది రాజ్యవ్యవస్థ చొరవతో ప్రారంభమయ్యే ప్రక్రియ. దేశ పౌరులు ఓటరుగా నమోదు చేయించుకోకపోవడమనేది ఎన్నికల సంఘం వైఫల్యంగా పరిగణించి తీరాలి. దీనిని సరిదిద్దుకోవచ్చు. వయోజన జనాభా, ఓటర్ల సంఖ్య మధ్య ఉన్న తేడాను అంగీకరించడం సబబు కాదు. ఓటర్ జాబితాల ప్రత్యేక సవరణ ద్వారా ఈ వ్యత్యాసాన్ని తొలగించాలి. నిజానికి గతంలో యువజనులలో ఓటరుగా నమోదైన వారి సంఖ్య 7.5శాతం కంటే తక్కువగా ఉండేది. ఉదాహరణకు 2014లో ఓటరుగా నమోదైన యువజనుల శాతం మొత్తం వయోజన జనాభాలో 5.2

ఎన్నికల్లో హింసకు వైసీపీనే కారణం.. రాష్ట్ర ప్రతిష్టను దెబ్బతీసే కుట్రలు..!

మొదటిపేజీ తరువాయి

ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికల వేళ పలు ప్రాంతాల్లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.. అయితే ఆ హింసపై ఆరోపణలు, విమర్శల పర్వం కొనసాగుతూనే ఉంది.. ఈ నేపథ్యంలో స్థానిక ఎన్నికలు, శాంతిభద్రతలు, రాష్ట్ర అభివృద్ధి అంశాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర ఎన్నికల అధికారి సైతం రక్షణ కల్పించాలని అడగాల్సిన పరిస్థితి వచ్చిందంటే రాష్ట్రంలో గతంలో ఎలాంటి పరిస్థితులు ఉండేవో అర్థం చేసుకోవచ్చని అన్నారు. ఎన్నికలను అడ్డుకునేందుకు ఒక ప్రణాళిక ప్రకారం కుట్రలు జరుగుతున్నాయని, హింసాత్మక ఘటనలకు పాల్పడుతున్నారని వైఎస్సార్‌సీపీపై ఆరోపణలు చేశారు చంద్రబాబు.2024 ఎన్నికల్లో ప్రజలు కూటమికి తిరుగులేని విజయాన్ని అందించారని చంద్రబాబు తెలిపారు. రాష్ట్రాన్ని పునర్నిర్మించాలనే బాధ్యతను తమకు అప్పగించారని, 94 శాతం స్ట్రైక్ రేట్‌తో పాటు 57 శాతం ఓటు షేర్‌ను ప్రజలు ఇచ్చారని పేర్కొన్నారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ రాష్ట్రాన్ని ప్రక్షాళన చేసి అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్తున్నామని చెప్పారు. గతంలో దెబ్బతిన్న ఆంధ్రప్రదేశ్ బ్రాండ్ ఇమేజ్‌ను తిరిగి నిలబెట్టామని చంద్రబాబు అన్నారు. మూడోసారి సీఐఐ సదస్సును నిర్వహిస్తున్నామని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజల్లో కొత్త నమ్మకం ఏర్పడిందని, ఉత్తరాంధ్ర నుంచి రాయలసీమ వరకు అన్ని ప్రాంతాల్లోనూ వివిధ రంగాల్లో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని వివరించారు. ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొంటూనే ప్రజలకు తాగునీటి సమస్య తలెత్తకుండా ప్రణాళికలు రూపొందిస్తున్నామని చెప్పారు చంద్రబాబు. గత ప్రభుత్వం 96 పథకాలకు సంబంధించిన నిధులను దారి మళ్లించడంతో అభివృద్ధి కుంటుపడిందని ఆరోపించారు. ఆర్థిక సంఘం నిధులు వెనక్కి వెళ్లిపోయే పరిస్థితులు సృష్టించారని విమర్శించారు. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకపోతే ఆర్థిక సంఘం నుంచి రావాల్సిన నిధులు నిలిచిపోయే ప్రమాదం ఉందని చంద్రబాబు తెలిపారు. రాష్ట్రానికి రావాల్సిన నిధులు కూడా కోతకు గురయ్యే అవకాశాలు ఉంటాయని చెప్పారు. కేంద్రం, రాష్ట్రం, స్థానిక స్వపరిపాలన సంస్థలు సమన్వయంతో పనిచేస్తేనే సుపరిపాలన సాధ్యమని, తద్వారా అభివృద్ధి వేగవంతమవుతుందని పేర్కొన్నారు.. ఇలాంటి కీలక సమయంలో ఎన్నికలను అడ్డుకునేందుకు 59 పిటిషన్లు దాఖలు చేశారని చంద్రబాబు ఆరోపించారు. బీసీ రిజర్వేషన్లపై కూడా పిటిషన్లు వేశారని తెలిపారు. జనాభా ప్రాతిపదికన స్థానిక సంస్థల్లో సీట్లు కేటాయించేలా ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసి నిర్ణయం తీసుకున్నామని వివరించారు. ఎన్నికలను అడ్డుకునే ప్రయత్నాల్లో భాగంగా ఎస్ఐఆర్ ప్రక్రియను, వార్డుల పునర్విభజనను కూడా వివాదాల్లోకి లాగుతున్నారని విమర్శించారు చంద్రబాబు. అన్ని అడ్డంకులను అధిగమించి ఎన్నికలు నిర్వహిస్తుంటే దాడులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఎన్నికల ప్రక్రియ మొదటి రోజు నుంచే కుట్రపూరిత ధోరణి కనిపిస్తోందని వ్యాఖ్యానించారు. మరోవైపు.. ఎన్నికలు వచ్చినప్పుడు తాను ఎప్పుడూ రాష్ట్ర ఎన్నికల కమిషన్‌ను గౌరవిస్తానని చంద్రబాబు చెప్పారు. గతంలో ఎన్నికల సమయంలో ప్రజల అభిప్రాయాలను సేకరించేవాడినని గుర్తుచేశారు. తాను ఎంతోమంది నాయకులను చూశానని, వైఎస్ రాజశేఖరరెడ్డిని కూడా చూశానని, అయితే ఇలాంటి వ్యక్తిని చూడలేదంటూ జగన్‌ను ఉద్దేశించి వ్యాఖ్యానించారు చంద్రబాబు.ఒక పద్ధతి ప్రకారం ఎన్నికలు జరగకుండా అడ్డుకునేందుకు హింసాత్మక ఘటనలకు పాల్పడుతున్నారని చంద్రబాబు ఆరోపించారు. అంతర్రాష్ట్ర ముఠాలను తీసుకొచ్చి ఆయుధాలతో దాడులు చేస్తున్నారని విమర్శించారు. టీడీపీ నాయకులపై దాడులు జరిగాయని, తంబళ్లపల్లిలో జనసేన కార్యాలయంపై, ఎర్రగుంటలో బీజేపీ నాయకులపై దాడులు చేశారని పేర్కొన్నారు. గతంలో ఉన్న హింస, అరాచక ధోరణులే మళ్లీ కనిపిస్తున్నాయని అన్నారు.

కన్నెపల్లి నుంచి నీరు ఎత్తిపోయాలని అవగాహన లేకుండా మాట్లాడుతున్నారు: ఉత్తమ్

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: కేసీఆర్ పాలనలో ఇరిగేషన్ ప్రాజెక్టులను సర్వనాశనం చేశారని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి విమర్శించారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.

"ఎల్‌నినో వల్ల ప్రజలు పడుతున్న ఇబ్బందులకు కారణం బీఆర్ఎస్ ప్రభుత్వమే. రాష్ట్ర ప్రజల కష్టాలకు కారణమైన వారే ప్రస్తుతం అబద్ధాలు చెబుతున్నారు. కేవలం కమీషన్ల కోసమే కాళేశ్వరం ప్రాజెక్టును కట్టారు. బీఆర్ఎస్ పాలనలోనే మేడిగడ్డ బ్యారేజ్ కూలిపోయింది. కేసీఆర్ తీరు వల్ల రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరిగింది. 2025 ఏప్రిల్‌లో మేడిగడ్డపై ఎన్‌డీఎస్ఏ తుది నివేదిక ఇచ్చింది. మేడిగడ్డ తరహాలోనే అన్నారం, సుందిళ్లలోనూ పరిస్థితి ఉందని చెప్పింది. ఎన్‌డీఎస్ఏ తుది నివేదిక ప్రకారం మూడు బ్యారేజీలను ఖాళీ చేయాలని నిర్ణయించాం. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్లలో నీరు నిలుపవద్దని ఎన్‌డీఎస్ఏ తుది నివేదిక చెప్పింది. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో అనేక లోపాలు ఉన్నాయని స్పష్టం చేసింది. మూడు బ్యారేజీల్లోనూ ఫౌండేషన్‌లో లోపాలు ఉన్నాయని చెప్పింది. ఫౌండేషన్ విషయంలో డీపీఆర్‌లో ఒకటి రాశారు.. నిర్మాణంలో మరొకటి చేశారు. బ్యారేజీల నిర్మాణంలో సీకెంట్ పైల్స్ వాడారు. అందువల్లే సమస్యలు తలెత్తాయి. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్లలో గేట్లు మూయవద్దని ఎన్‌డీఎస్ఏ చెప్పింది. బ్యారేజీల గేట్లు మూయకుంటే పంపులు రన్ చేసే అవకాశమే లేదు. కన్నెపల్లి నుంచి నీరు ఎత్తిపోయాలని బీఆర్ఎస్ నేతలు అవగాహన లేకుండా మాట్లాడుతున్నారు. బ్యారేజీ నిర్మాణానికి ఎంత కాంక్రీట్ అవసరమైందో.. అంత కాంక్రీట్ మరమ్మతులకు అవసరం" అని ఉత్తమ్ వివరించారు.

తెలంగాణకు సూపర్ ఎల్ నినో ముప్పు.. డిప్యూటీ సీఎం భట్టి కీలక విజ్ఞప్తి

మొదటిపేజీ తరువాయి

ఖమ్మంలో నిర్వహించిన మీడియా సమావేశంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క రాష్ట్రంలో తలెత్తిన తీవ్ర వాతావరణ పరిస్థితులు, విద్యుత్ డిమాండ్ , తాగునీటి లభ్యతపై కీలక ప్రకటనలు చేశారు. ప్రపంచవ్యాప్తంగా వంద దేశాల్లో 'సూపర్ ఎల్ నినో' ప్రభావం తీవ్రంగా ఉందని, దీనివల్ల భవిష్యత్తులో గడ్డు పరిస్థితులు ఎదురయ్యే అవకాశం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. లండన్ వంటి అంతర్జాతీయ నగరాల్లోనూ తాగునీటి వృథాను అరికడుతున్నారని, మహారాష్ట్రలో ఇప్పటికే నీటి వాడకంపై కోటాలు విధించారని గుర్తుచేశారు. ఈ విపత్కర పరిస్థితిని ఎదుర్కొనేందుకు ప్రభుత్వం అన్ని ముందస్తు ప్రణాళికలతో సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు.

రాజకీయ విమర్శలు పక్కనపెట్టి ప్రభుత్వానికి సహకరించాలి

కష్టకాలంలో కేవలం రాజకీయ లబ్ధి కోసం విమర్శలు చేయడం సరికాదని డిప్యూటీ సీఎం హితవు పలకారు. కరోనా మహమ్మారిని ఎదుర్కొనేందుకు దేశవ్యాప్తంగా ప్రభుత్వాలకు ఏ విధంగానైతే అందరూ సహకరించారో, ప్రస్తుత ఎల్ నినో సంక్షోభాన్ని ఎదుర్కోవడంలోనూ ప్రతిపక్షాలు అదే విధంగా బాధ్యతయుతంగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో తాగునీటి సమస్యను అధిగమించడానికి లభించే ప్రతి చుక్క నీటిని కేవలం తాగునీటి అవసరాలకే వినియోగించుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు

ఇన్ఫోసిస్ లాభం రూ.7,823 కోట్లు

మొదటిపేజీ తరువాయి

ఐటీ దిగ్గజం ఇన్ఫోసిస్‌కు ఏఐ ప్రాజెక్టులు కలిసివచ్చాయి. సెప్టెంబరు త్రైమాసికంలో రూ.7,823 కోట్ల ఏకీకృత నికర లాభాన్ని నమోదు చేసింది. 2025-26 ఇదే కాల లాభం రూ.7,364 కోట్ల కంటే ఇది 6.2% ఎక్కువ. ఇదే సమయంలో కార్యకలాపాల ఆదాయం రూ.44,490 కోట్ల నుంచి 10.2% వృద్ధితో రూ.49,244 కోట్లకు చేరుకుంది.

భారీ కాంట్రాక్టులు 5.2 బి. డాలర్లకు

జులై-సెప్టెంబరులో భారీ కాంట్రాక్టుల విలువ 5.2 బి. డాలర్ల (సుమారు రూ.49,000 కోట్ల)కు చేరుకుందని, ఇందులో ఏడేళ్ల కాలంలో చేపట్టే 2 బి. డాలర్ల (దాదాపు రూ.19,000 కోట్ల)కు పైగా విలువైన ఒక మెగా ఒప్పందం ఉందని ఇన్ఫోసిస్ సీఓఈ, ఎండీ సలీల్ పరేఖ్ పేర్కొన్నారు. కంపెనీ నిర్వహణ మార్జిన్‌లో పెద్దగా మార్పు లేకుండా 21 శాతంగా కొనసాగింది. 'రెండో త్రైమాసిక పనితీరు ఆధారంగా, మిగతా ఆర్థిక సంవత్సరానికి అంచనాలు సవరిస్తున్నాం. స్థిర కరెన్సీ పద్ధతిలో ఆదాయ వృద్ధి అంచనాను 1.5-3% నుంచి 1-2 శాతానికి తగ్గిస్తున్నాం. నిర్వహణ మార్జిన్ 20-22 శాతంగా కొనసాగొచ్చు' అని పరేఖ్ పేర్కొన్నారు. అమెరికా మార్కెట్లో గిరాకీ పుంజుకోకపోవడం ఆదాయ వృద్ధి అంచనాలు తగ్గించడానికి కారణమని విశ్లేషకులు అంటున్నారు.

పెరిగిన నికర ఉద్యోగాలు

కంపెనీ ఉద్యోగుల సంఖ్య నికరంగా 4,000 పెరిగిందని పరేఖ్ తెలిపారు. 'సమీక్షా త్రైమాసికంలో 8,000 మందిని కళాశాల ప్రాంగణాల నుంచి నియమించుకున్నాం. పూర్తి ఆర్థిక సంవత్సరంలో, 2025-26 స్థాయిలోనే 20,000 మందిని తీసుకోగలం. తొలి ఆరు నెలల్లో ఎక్కువ మందిని తీసుకున్నాం కాబట్టి, మిగతా నెలల్లో లక్ష్యానికి అనుగుణంగా ఎంపికలు జరుపుతాం' అని వివరించారు. 2 బి. డాలర్లకు పైగా మెగా ఒప్పందం కారణంగా వచ్చే ఆర్థిక సంవత్సరంలో 1% మేర ఆదాయ వృద్ధిని అందించగలదని ఆయన అంచనా వేశారు.

'అమెరికా నిబంధనలతో ప్రభావం పడదు'

'అమెరికాలో ఎక్కువమంది స్థానికులనే ఉద్యోగులను నియమించుకున్నాం. అందుకే గ్రీన్‌కార్డ్, ఇతర ఆంక్షల ప్రభావం మాపై లేదర్ని. అక్కడి ఉద్యోగుల్లో స్థానికుల సంఖ్యను మరింత పెంచుతాము'ని పరేఖ్ వివరించారు. భారీ అనిశ్చితుల మధ్య కూడా కంపెనీ 21% నిర్వహణ మార్జిన్ సాధించగలిగిందని సీఎఫ్ఓ జయేశ్ సంఘ్రాజ్కా పేర్కొన్నారు. ఆదాయ అంచనాల తగ్గింపుపై మాట్లాడుతూ 'రెండో అర్ధ భాగంలో వేతన పెంపు ప్రభావం ఉంటుంది. అలాగే ధరల ఒత్తిడి కూడా ప్రభావం చూపొచ్చ'ని పేర్కొన్నారు.

థాంక్యూ విజయ్..: కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు పోస్ట్

మొదటిపేజీ తరువాయి

పౌర విమానయానశాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్‌కు కృతజ్ఞతలు చెప్పారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. ఇంతకీ విషయం ఏంటంటే..? పశ్చిమాసియా ఘర్షణలతో ముడిచమురు ధరలు మండిపోతున్నాయి. దాంతో పెట్రోల్, డీజిల్‌తో పాటు ఏవియేషన్ టర్బైన్ ఫ్యూయల్ ధరలు కూడా పెరుగుతున్నాయి. దీంతో విమానయాన సంస్థలు పెంచే ధరల భారం ప్రయాణికులపై పడుతోంది. ఈ నేపథ్యంలో విజయ్ ప్రభుత్వం ఏటీఎఫ్‌పై వ్యాట్‌ను గణనీయంగా తగ్గించింది. దీనిపైనే ఆయనకు కేంద్రం అరుదైన ప్రశంస దక్కింది.

మన మహతి న్యూస్

ఆదివారం అక్టోబర్ 25, 2026

manamahatinews.com

డిండి లిఫ్ట్ వెంటనే రద్దు చేయాలి. ఎంపీ డీకే అరుణమ్మ.

- పాలమూరు జిల్లాకు సీఎం హోదాలో, రేవంత్ రెడ్డి తీవ్ర అన్యాయం చేస్తున్నారు.
- పాలమూరు జిల్లా పై సీఎంకి ప్రేమ లేదు.

మన మహతి న్యూస్ ప్రతినిధి.

సీఎం కుర్చీ కోసం పాలమూరు రైతాంగం హక్కులు హరించవద్దు.పాలమూరు ప్రజలు ఆశీర్వాదంతోనే.. రేవంత్ రెడ్డి, సీఎం స్థాయిలో ఉన్నారని మర్చిపోవద్దు.సీఎం సొంత ఊరు కూడా డిండి లిఫ్ట్ పరిధిలోకి వస్తుంది.ఉమ్మడి రాష్ట్రంలో కిరణ్ కుమార్ రెడ్డి హయాంలో నేను మంత్రిగా పాలమూరులోని ప్రతి ఎకరాకు నీరు ఇవ్వాలని 72 జీవో ఇప్పించడం జరిగింది.తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్ నీటి అప్రోచ్ జూరాల నుంచి శ్రీశైలం బక్ వాటర్ కి మార్చి.. కేసీఆర్ 105 జీవో తీసుకువచ్చారు,పాలమూరుకు అన్యాయం చేశారు.డిండి లిఫ్ట్ ద్వారా ప్రతి రోజు 0.5 టీఎంసీ నీటిని నల్గొండకు తీసుకోవాలని రూపొందించారు.డిండి లిఫ్ట్ తో పాలమూరు రైతాంగానికి కేసీఆర్ ఉచ్చు బిగించారు.డిండి లిఫ్ట్ కు పాలమూరు రంగారెడ్డి నీరు తీసుకోవద్దని పోరాటం చేసి, అడ్డుకొని, ఆపించడం జరిగింగి.రేవంత్ రెడ్డి సీఎం అయ్యాక మళ్ళీ డిండి లిఫ్ట్ మొదలు పెట్టి, పాలమూరు ప్రాంతానికి ద్రోహం చేస్తున్నారు.మునుగోడు,దేవరకొండ ప్రాంతాలలో ఫ్లోరైడ్ సమస్య పరిష్కారం కోసం పుట్టంగండి లిఫ్ట్ చేపట్టారు.పుట్టంగండి నీటిని ఎస్ ఎల్ బి సి. కాలువలలో పారుతున్నందుకు, దానిని ఎలిమినేటి మాధవరెడ్డి ప్రాజెక్ట్ అని పేరు పెట్టారు.మళ్ళీ డిండి లిఫ్ట్ అని కొత్తగా మొదలుపెట్టారు.సర్వేల పేరుతో నిధులు మింగేసి.. లోయర్ డిండి (మన్నెవారిపాలి దగ్గర), మిడ్ డిండి(సిద్దాపూర్ దగ్గర), అప్పర్ డిండి అని ప్రపోజల్ పంపింది.పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్ ద్వారా కొంత దేవరకొండ ప్రాంతానికి కూడా నీరు లభించే అవకాశం మొదటి ప్రపోజల్ ద్వారా ఉండేది.కానీ దాని పూర్తి రూపురేఖలు కేసీఆర్ మార్చి వేశారు.పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్ కి.. డిండి కి ఎటువంటి సంబంధం లేదు.డిండి రద్దు చేయాలని ప్రజలు పదేపదే కోరుతున్నారు.డిండి లిఫ్ట్ ద్వారా 30 గ్రామాలు ముంపుకు గురవుతున్నాయి.పాలమూరు ప్రజల పోరాటంతో 2016 లో డిండి పనులు వెనక్కి తగ్గారు.నాడు కేసీఆర్ ఉరి తాడు వేసి చూస్తే.. నేడు రేవంత్ రెడ్డి దానిని బిగుస్తున్నారు.ఎందుకు నక్కల గండి ద్వారా నీళ్లు తీసుకోవడంలో ఉన్న ఇబ్బంది ఏం ఉంది.పాలమూరు ప్రజల పై కక్ష ఎందుకు.నల్గొండ జిల్లాకు ఎస్ ఎల్ బి సి.,నాగార్జున సాగర్,మల్లన్న సాగర్,నక్కల గండి నుంచి నీటిని తీసుకోవచ్చు కదా.. ఎదుల నుంచే నీటిని తీసుకోవాలని జిజ్జు ఎందుకు.నేరుగా నల్గొండకు శ్రీశైలం నుంచి నీటిని తీసుకోండి.పాలమూరు రైతాంగం హక్కులను ఎందుకు హరిస్తున్నారు.పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్ ప్రారంభమై ఎన్ని ఏళ్లు అవుతుంది. ఎందుకు పూర్తి చేయడం లేదు.శ్రీశైలం బైక్ వాటర్ నుంచి డిండి చేరే ప్రతి నీటి బిట్టు పాలమూరు జిల్లాకే ఇవ్వాలి.నల్గొండ జిల్లా నేతలందరూ ఏకం అయితే.. మీరు ఎందుకు అడ్డుకట్ట వేయలేక ఉన్నారు.సీఎం కుర్చీ శాశ్వతం కాదు.పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్ మొదటి డీపీఆర్ పై రివ్యూ చేయండి.పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్ కు జూరాల నుంచి నీటిని తీసుకొని ప్రతి నియోజకవర్గానికి నీళ్ళు అందించండి.ప్రస్తుతం ఉన్న రిజర్వాయర్లను ఉపయోగించుకొని, మరిన్ని రిజర్వాయర్లు నిర్మించండి.కొండంగల్, నారాయణపేట లిఫ్ట్ నీటి ద్వారా ఆ ప్రాంతం సస్యసమలం అవుతుందా.పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్ లో తట్టెడు మట్టి తీయలేదు.10.5 టీఎంసీ ల కేటాయింపు ఉన్న ఆర్ డి ఎస్ ను రిపేర్లు చేయడం లేదు.17.84 టీఎంసీ కేటాయింపులు ఉన్న.. జూరాల నుంచి తీసుకోలేక పోతున్నాం. దాని మీద దృష్టి పెట్టండి.అదనంగా పాలమూరు జిల్లాలో ఎకరం ఆయకట్టు తీసుకురాలేదు.మూడేళ్లలో ఏ ఒక్క ప్రాజెక్ట్ అయినా పూర్తి చేశారా..?జూరాల మరమత్తులు,ప్రాజెక్ట్ బలోపేతం కోసం బ్రిడ్జి నిర్మాణం కోసం నిధులు ఇవ్వడం లేదు.డిండి లిఫ్ట్ రద్దు చేయకపోతే ఆ ద్రోహం మిమ్మల్ని తరతరాలు వెంటాడుతుంది.డిండి ద్వారా తరలించాలని చూస్తున్న.. 0.6 టీఎంసీ నీటిని కూడా పాలమూరు రైతులకే ఇవ్వండి.సీఎం పైన ఒత్తిళ్లు ఉండి.. ఇలా చేస్తున్నారు..ముఖ్యమంత్రిగా ఉండి పాలమూరు జిల్లాకు నష్టం చేయవద్దు.రెండు జిల్లాల మధ్య యుద్ధం క్రియేట్ చేసే ప్రయత్నం చేయొద్దు.ఖచ్చితంగా ప్రభుత్వం పై పోరాటం చేస్తాం, డిండి లిఫ్ట్ రద్దు చేసే వరకు పోరాటం కొనసాగుతుంది.జిల్లా ప్రయోజనాల కోసం మంత్రులు,ఎమ్మెల్యేలుగా ప్రజలు గెలిపించారు. స్వప్రయోజనాల కోసం చూసుకోవద్దు.పుట్టంగండి లిఫ్ట్ నిర్మించింది ఫ్లోరైడ్ పరిష్కారం కోసమే కదా.?డిండి లిఫ్ట్ రద్దు చేయాలని, సీఎం రేవంత్ రెడ్డి కి లేఖ రాస్తా.పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్ అప్రోచ్ జూరాల నుంచి శ్రీశైలం కి తరలించడం పెద్ద తప్పిదం.పాలమూరు ప్రాంతానికి నష్టం చేస్తుంటే.. చూస్తూ ఉండటానికి చెవుల్లో పూలు పెట్టుకొని లేము.ప్రెస్ మీట్ లో పాల్గొన్న ఎమ్మెల్సీ అంజిరెడ్డి,బీజేవైఎం అధ్యక్షులు గణేష్,ఉపాధ్యక్షులు హరీశ్వర్ రెడ్డి, ఉమ,హైదేవి,అధికార ప్రతినిధి సందీప్ సాయి తదితరులు..

నారాయణపేట జిల్లాను వెంటనే కరువు జిల్లాగా ప్రకటించి రైతులకు ప్రత్యేక ఆర్థిక సహాయం అందించాలి

- రైతుల సమస్యల పరిష్కారం కోసం సోమవారం తేది 26-10-2026 కలెక్టరేట్ ఎదుట తెలంగాణ రక్షణ సేన ఆధ్వర్యంలో ధర్నా

మన మహతి న్యూస్ ప్రతినిధి.

నారాయణపేట జిల్లాను వెంటనే కరువు జిల్లాగా ప్రకటించి, పంటలు ఎండిపోయి తీవ్రంగా నష్టపోతున్న రైతులకు ప్రత్యేక ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని ప్రధాన డిమాండ్‌తో తెలంగాణ రక్షణ సేన ఆధ్వర్యంలో సోమవారం నారాయణపేట జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించనున్నట్లు పార్టీ నాయకులు తెలిపారు.జిల్లాలో రైతులు సాగు చేసిన పంటలు నీరు, విద్యుత్ కొరతతో ఎండిపోతుండటంతో అన్నదాతలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్న రైతులు పెట్టుబడులు కోల్పోయి అప్పుల భారంతో సతమతమవుతున్న నేపథ్యంలో ప్రభుత్వం తక్షణమే స్పందించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.ఈ ధర్నా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రక్షణ సేన నారాయణపేట జిల్లా అధ్యక్షులు నారాయణపేట అసెంబ్లీ ఇన్‌చార్జి గవినోళ్ల శ్రీనివాస్ కొడంగల్ నియోజకవర్గం టీఆర్ఎస్.ఇన్‌చార్జి రాజా ప్రభాకర్ మక్తల్ నియోజకవర్గం టీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి సీహెచ్ వెంకటన్న హాజరుకానున్నారుప్రధాన డిమాండ్లు

నారాయణపేట జిల్లాను తక్షణమే కరువు జిల్లాగా ప్రకటించాలి

పంటలు ఎండిపోయి నష్టపోయిన రైతులను గుర్తించి ప్రత్యేక ఆర్థిక సహాయం అందించాలి

వ్యవసాయానికి 24 గంటల విద్యుత్ సరఫరా అందించి రైతుల పంటలను కాపాడాలి

పంట నష్టాన్ని అంచనా వేసి అర్హులైన రైతులకు తగిన నష్టపరిహారం చెల్లించాలి

రైతుల రుణాల విషయంలో తగిన ఉపశమనం కల్పించి వారిని అప్పుల భారంనుంచి ఆదుకోవాలి

అన్ని మండలాల నాయకులు, కార్యకర్తలు హాజరుకావాలి

నారాయణపేట జిల్లా రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, రైతులకు న్యాయం జరిగేలా ఒత్తిడి తీసుకురావడమే ఈ ధర్నా ప్రధాన ఉద్దేశమని నాయకులు తెలిపారు. జిల్లాలోని అన్ని మండలాల బాధ్యులు, గ్రామస్థాయి నాయకులు, కార్యకర్తలు, రైతు సోదరులు పెద్ద సంఖ్యలో హాజరై ధర్నాను విజయవంతం చేయాలని కోరారు.

“నారాయణపేట జిల్లాను వెంటనే కరువు జిల్లాగా ప్రకటించాలి --- రైతులకు ప్రత్యేక ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలి” అనే ప్రధాన డిమాండ్‌తో రైతుల పక్షాన తెలంగాణ రక్షణ సేన ఈ పోరాటాన్ని చేపడుతోంది.

ఇట్లు,
తెలంగాణ రక్షణ సేన
మక్తల్ నియోజకవర్గం
నారాయణ పేట జిల్లా

జనసేన పార్టీ ప్రచార కార్యదర్శి, సినీ నటుడు తనీష్‌ను కలిసిన ఉమ్మడి జిల్లా నాయకులు

:మన మహతి న్యూస్ ప్రతినిధి నారాయణపేట,

కొడంగల్ నియోజకవర్గ పార్టీ కార్యక్రమాలపై చర్చ

హైదరాబాద్

తెలంగాణ రాష్ట్ర జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన పార్టీ రాష్ట్ర ప్రచార కార్యదర్శి, ప్రముఖ సినీ నటుడు తనీష్ అల్లడిని నారాయణపేట జిల్లా మరియు కొడంగల్ నియోజకవర్గ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సమావేశంలో నారాయణపేట జిల్లా నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి, బలరాం, అలాగే కొడంగల్ నియోజకవర్గ నాయకులు అరుణ్ గౌడ్, డీకే అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఈ భేటీలో ప్రధానంగా నారాయణపేట జిల్లా కేంద్రంలో మరియు కొడంగల్ నియోజకవర్గంలో జనసేన పార్టీ తరఫున నిర్వహించాల్సిన వివిధ సేవా కార్యక్రమాలు, పార్టీ బలోపేతం, ప్రజా సమస్యలపై భవిష్యత్‌లో చేపట్టాల్సిన ఆందోళనలు, కార్యక్రమాల కార్యాచరణపై తనీష్‌తో వారు విస్తృతంగా చర్చించారు. పార్టీని క్షేత్రస్థాయిలో మరింత ముందుకు తీసుకెళ్లేందుకు తీసుకోవాల్సిన చర్యలపై ఆయన దిశానిర్దేశం చేసినట్లు నాయకులు తెలిపారు.

రైతు సమస్యలపై బికేఎస్ ఉద్యమం సోమవారం మండల కేంద్రాల్లో నిరసన

సంగారెడ్డి, అక్టోబర్ 24,మన మహతి న్యూస్ :

రైతులు ఎదుర్కొంటున్న అనేక సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని భారతీయ కిసాన్ సంగ్ జిల్లా అధ్యక్షుడు పి. నర్సింహారెడ్డి ,ప్రధాన కార్యదర్శి పర్యాద రామకృష్ణారెడ్డి శనివారం పేర్కొన్నారు. ముఖ్యంగా లో వోల్టేజి సమస్యతో పంటలుఎండిపోతున్నాయని అన్నారు. దీనివల్ల రైతులు లక్షలాది రూపాయలను నష్టపోతున్నప్పటికీ ప్రభుత్వానికి చీమకుట్టినట్టుగా కూడా లేదన్నారు. వరంగల్ డిక్లరేషన్ ఆమలులో నిర్లక్ష్యం వల్ల రైతులను మోసం చేసినట్టుగా తెలుస్తుంది అన్నారు. రెండు లక్షల రూపాయల రుణమాఫీ విషయంలో రైతుల ఆగ్రహం చవిచూడక తప్పదని హెచ్చరించారు. చెరుకు టన్నుకుగాను ఐదువేల రూపాయలను చెల్లించాలని డిమాండ్ చేశారు. ట్రాక్టర్ ట్రాలీని వ్యవసాయ పనిముట్టుగా గుర్తించాలని, రిజిస్ట్రేషన్ ను ఎత్తివేయాలని కోరారు. రైతులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలు ఇంకా పెండింగ్లో ఉన్నాయని వారు చెప్పారు. సోమవారం నాడు ఈ సమస్యలపై మండల కేంద్రాల్లో ధర్నా నిర్వహిస్తున్నామని చెప్పారు, అంతేకాకుండా తహసీల్దార్లకు ఎక్కడికి అక్కడే వినతిపత్రం సమర్పిస్తామని భారతీయ కిసాన్ సాంగ్ నేతలు పేర్కొన్నారు. పార్టీలకు అతీతంగా రైతుల పెద్ద ఎత్తున పాల్గొనాలని వారు సూచించారు.

మహబూబాబాద్ జిల్లా సెకటరీగా పోరిక అనిల్ కుమార్

మహబూబాబాద్ జిల్లా, అక్టోబర్ 24 న్యూస్

మహబూబాబాద్ జిల్లా సెక్రటరీగా పోరిక అనిల్ కుమార్‌ను నియమించారు. 2026 అక్టోబర్ 24న మహబూబాబాద్ గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ గుగులోత్ దేశీరామ్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి ,ాణ/ాజుల మీటింగ్‌లో ఈ నియామకం జరిగినట్లు సమాచారం.

జిల్లాలో క్రీడా కార్యకలాపాలను సమర్థవంతంగా నిర్వహించేందుకు గాను పోరిక అనిల్ కుమార్‌ను జిల్లా స్థాయి బాధ్యతల్లో నియమించారు. ఈ కార్యక్రమంలో ూాణూ ఉపేందర్, ూా జ౦. కొమ్ములు,ాజులు,ాణలు పాల్గొన్నారు.

పోరిక అనిల్ కుమార్ నియామకం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

జనాభా గణన ఫేజ్-2 లో ఎదురయ్యే సమస్యలను పరిష్కరించాలి

తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేసిన పి ఆర్ టి యు టి ఎస్.కృష్ణ మండల శాఖ

మన మహతి న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా.

మక్తల్ నియోజకవర్గం.కృష్ణ మండలం జనాభా గణన--2027 ఫేజ్-2 ప్రక్రియలో సూపర్వైజర్లు, ఎన్యుమరేటర్లు ఎదుర్కొనే సమస్యలను పరిష్కరించాలని కోరుతూ పి ఆర్ టి యు టి ఎస్. కృష్ణ మండల శాఖ పక్షాన తహసీల్దార్ కి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఫేజ్-1లో ఎదురైన సమస్యలను వివరించారు.హౌస్ లిస్టింగ్ బ్లాకుల వర్గీకరణ సక్రమంగా చేపట్టాలని,ఎన్యుమరేటర్ల కేటాయింపును అవసరాలకు అనుగుణంగా చేయాలని, సూపర్వైజర్ సర్కిళ్లలో ఎదురయ్యే ఇబ్బందులను పరిష్కరించాలని, క్షేత్రస్థాయిలో జనాభా గణన సిబ్బందికి పూర్తి సహాయ సహకారాలు అందించాలని కోరారు.దీనిపై తహసీల్దార్ సానుకూలంగా స్పందిస్తూ, ఫేజ్-1 ఇండ్ల గణన విజయవంతం కావడంలో పి ఆర్ టి యు టి ఎస్. కృష్ణ మండల శాఖ అందించిన సహకారాన్ని అభినందించారు. ఫేజ్-2 జనాభా గణన ప్రక్రియలోనూ సిబ్బందికి ఇబ్బందులు కలగకుండా అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు టి ఎస్. కృష్ణ మండల అధ్యక్షులు దండు శేఖర్, ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్, గౌరవ అధ్యక్షులు ఎన్. శివరాజ్, టెక్నికల్ అసిస్టెంట్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

వడ్వాట్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్. అందజేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు.

మన మహతి న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం మాగనూర్.

మండలం.ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్ కార్యక్రమం.తెలంగాణ రాష్ట్ర. మంత్రివర్యులు. డాక్టర్ వాకిటి శ్రీహరి అన్న ఆదేశాల మేరకు.మక్తల్ నియోజకవర్గం మాగనురు మండలం వడ్వాట్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా నిర్వహించిన ప్రొసీడింగ్.. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ. జిల్లా ప్రధాన కార్యదర్శి ఆనంద్ గౌడ్ . మరియు మండల అధ్యక్షులు శివరాం రెడ్డి మరియు వడ్వాట్ గ్రామ సర్పంచ్ జి రవీందర్ . మరియు ఇందిరమ్మ కమిటీ సభ్యుల.సహకారంతో...వడ్వాట్ లో 8.మంది లబ్ధిదారులకు ప్రొసీడింగ్ అందజేత.. ప్రతి పేద కుటుంబానికి సొంతిల్లు ఉండాలనే సంకల్పంతో గుడిసెలు లేని రాష్ట్రముగా ముందుకు సాగుతున్న ప్రజా.ప్రభుత్వం. ఈ కార్యక్రమంలో. గ్రామ ఉపసర్పంచ్ ఎస్ కళ్యాణి గ్రామ సెక్రెటరీ రవికుమార్ మరియు వార్డు మెంబర్స్ ఉ మాజీ ఎంపిటిసి సుదర్శన్ గౌడ్.కాంగ్రెస్ నాయకులు.మరియు గ్రామ పెద్దలు గ్రామ యువకులు పాల్గొన్నారు.

మన మహతి న్యూస్
ఆదివారం అక్టోబర్ 25, 2026
manamahatinews.com

నాగారంలో కాంగ్రెస్‌లోకి బీఆర్ఎస్ నాయకుడు శివారెడ్డి

డీసీసీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ సమక్షంలో కండువా కప్పుకున్న నేత

మన మహతి న్యూస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఘట్‌కేసర్ సర్కిల్ అక్టోబర్ 24 :
నాగారం డివిజన్‌లో బిఆర్ఎస్ పార్టీకి భారీ షాక్ తగిలింది. నాగారం డివిజన్‌కు చెందిన బీఆర్ఎస్ కీలక నాయకుడు శివారెడ్డి శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. మేడ్చల్-- మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ సమక్షంలో ఆయన కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా శివారెడ్డికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి వజ్రేష్ యాదవ్ సాధరంగా పార్టీలోకి ఆహ్వానించారు.
ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ... పార్టీ సిద్ధాంతాలు, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతామని పేర్కొన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ఎల్లవేళలా కృషి చేస్తామని తెలిపారు. శివారెడ్డి చేరికతో నాగారం డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అవుతుందని ధీమా వ్యక్తం చేశారు.
ఈ కార్యక్రమంలో నాగారం డివిజన్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఘనంగా సంగారెడ్డి సాయిబాబా ఆలయ రజతోత్సవాలు

శిఖర కుంభాభిషేకంలో పాల్గొన్న నిర్మల జగ్గారెడ్డి.. సాయిబాబాకు ప్రత్యేక పూజలు.

సంగారెడ్డి, అక్టోబర్ 24,మన మహతి న్యూస్ :
పట్టణంలోని బైపాస్ రోడ్డులో ఉన్న శ్రీ సాయిబాబా ఆలయ 25వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన రజతోత్సవాలు భక్తిశ్రద్ధలతో వైభవంగా జరిగాయి. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో జగ్గారెడ్డి, నిర్మల జగ్గారెడ్డి సహకారంతో మూడు రోజులపాటు వివిధ ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహించారు.
ఉత్సవాల్లో భాగంగా మూడు రోజులపాటు యజ్ఞయాగాదులు, ప్రత్యేక పూజలు, కలశాభిషేక కార్యక్రమాలు నిర్వహించారు. కూకట్‌పల్లికి చెందిన నరేష్ పంతులు నేతృత్వంలో 30 మంది వేద పండితులు వేద మంత్రోచ్చారణల నడుమ క్రతువులను శాస్త్రోక్తంగా జరిపించారు. మొదటి రోజు సుదర్శన యాగం, రెండో రోజు శత కలశాభిషేకం, మూడో రోజు శిఖర కుంభాభిషేకం నిర్వహించారు. దీంతో ఆలయ ప్రాంగణంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

ఎమ్మెల్యే చింత ప్రభాకర్‌కు దసరా శుభాకాంక్షలు తెలిపిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు.

సంగారెడ్డి, అక్టోబర్ 24,మన మహతి న్యూస్ :
దసరా సందర్భంగా సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే చింత ప్రభాకర్‌ను సంగారెడ్డి నియోజకవర్గానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింత ప్రభాకర్‌కు విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు.
పండుగ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యేకు జమ్మి ఆకులు అందించి శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పరస్పరం ఆత్మీయంగా పలకరించుకుంటూ దసరా పండుగ శుభాకాంక్షలు పంచుకున్నారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే విజయదశమి ప్రతి ఒక్కరి జీవితాల్లో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, అభివృద్ధి తీసుకురావాలని ఆకాంక్షించారు.బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ఆప్యాయంగా ముచ్చటించారు. పండుగలు ప్రజల మధ్య ఐక్యతను, సోదరభావాన్ని పెంపొందిస్తాయని, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తాయని ఈ సందర్భంగా పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో సంగారెడ్డి నియోజకవర్గానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

కీసరలో భారీ చోరీ: తూలబోసిన దొంగలు.. 4 కిలోల వెండి, బంగారం మాయం!

పండుగకు ఊరెళ్లిన కుటుంబం.. తాళాలు పగలగొట్టి బీరువా గుల్ల
కలకలం రేపుతున్న వరుస దొంగతనాలు..
భయాందోళనలో కాలనీవాసులు

మన మహతి న్యూస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కీసర అక్టోబర్ 24 :
మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కీసర పోలీస్ స్టేషన్ పరిధిలో దుండగులు రెచ్చిపోయారు. ఇల్లు తాళం వేసి పండుగకు వెళ్లిన అమాయక కుటుంబాన్ని టార్గెట్ చేసి భారీ చోరీకి పాల్పడ్డారు. ఏకంగా 4 కిలోల వెండి, తులం బంగారం, నగదును దోచుకెళ్లిన ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపుతోంది.

కుషాయిగూడ ప్రాంతానికి చెందిన ప్రశాంత్ కుటుంబం, కీసర పరిధిలోని ఆర్‌ఎల్ నగర్ (ప్లాట్ నంబర్ 17)లో నివాసముంటున్న రఘురామ్ కుటుంబ సభ్యులు పండుగ నిమిత్తం వరంగల్‌లోని అత్తగారింటికి వెళ్లారు. ఇల్లు ఖాళీగా ఉండటాన్ని గమనించిన దొంగలు.. తామే సరైన అదనుగా భావించారు. రాత్రి సమయంలో ఎవరికడూ అనుమానం రాకుండా ఇంటి తాళాలు పగలగొట్టి లోపలికి చొరబడ్డారు.
బీరువాలను, వస్తువులను చిందరవందర చేసి.. ఇంట్లో భద్రపరిచిన సుమారు 4 కిలోల భారీ వెండి సామగ్రి, ఒక తులం బంగారం, రూ. 25 వేల నగదును ఎత్తుకెళ్లారు. పండుగ ఆనందంలో గడిపి తిరిగి ఇంటికి వచ్చిన బాధితులు.. తెరిచి ఉన్న తలుపులు, చెల్లాచెదురుగా పడిన సామాగ్రిని చూసి లబోదిబోమన్నారు.
పోలీసుల ఎంట్రీ -- స్థానికుల ఆందోళన:
బాధితుల ఫిర్యాదు మేరకు కీసర పోలీసులు వెంటనే రంగంలోకి దిగారు. ఘటనా స్థలాన్ని పరిశీలించి, క్లూస్ టీమ్ సహాయంతో వేలిముద్రలు, ఆధారాలు సేకరించారు. చుట్టుపక్కల సీసీటీవీ పుటేజీలను పరిశీలిస్తూ దొంగల కదలికలపై నిఘా పెంచారు.
మరోవైపు, కీసర పోలీస్ స్టేషన్ పరిధిలో వరుస చోరీలు జరుగుతుండటంతో స్థానిక ప్రజలు కంటి మీద కునుకులేకుండా గడుపుతున్నారు. రాత్రి వేళల్లో పోలీసుల పెట్రోలింగ్ నామమాత్రంగా మారిందని, నిఘా వైఫల్యం వల్లే దొంగలు రెచ్చిపోతున్నారని కాలనీవాసులు మండిపడుతున్నారు. ఇప్పటికైనా పోలీసులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి, దొంగలను పట్టుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

సమాజ హితానికి ముందుండండిగీతం రోటరాక్ట్ క్లబ్ సభ్యులకు ప్రముఖుల ఉద్బోధకొత్త నాయకత్వ బృందానికి బాధ్యతలు.

సంగారెడ్డి, అక్టోబర్ 24,మన మహతి న్యూస్ :
విద్యార్థులు నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవడానికి, సమాజ హిత

కార్యక్రమాలలో పాల్గొనడానికి, సమాజానికి సానుకూలంగా తోడ్పడటానికి గీతం రోటరాక్ట్ క్లబ్ సదా ముందుండాలని ప్రముఖులు ఉద్బోధ చేశారు. హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, విద్యార్థి నాయకత్వం, సమాజ సేవ, సామాజిక బాధ్యతను పెంపొందించే తన నిబద్ధతను పునరుద్ఘాటిస్తూ, రోటరాక్ట్ క్లబ్ నూతన సభ్యులకు పదవీ బాధ్యతలను అప్పగించింది.
ముఖ్య అతిథి, జిల్లా రోటరాక్ట్ ఛైర్మన్ డాక్టర్ జి.ఎస్.ఎస్. ప్రకాష్, ఆత్మీయ అతిథి రొటేరియన్ జె. యోగేశ్వర్ రెడ్డి, ఇతర ప్రముఖ రోటరీ, రొటరాక్ట్ ప్రముఖులతో కలిసి సాంప్రదాయబద్ధంగా దీప ప్రజ్వలనతో 2026-27 పదవీ కాలానికి బాధ్యతలు చేపట్టే కార్యక్రమం ప్రారంభమైంది.
ఈ కార్యక్రమంలో కొత్త సభ్యుల చేరిక, క్లబ్ నాయకత్వ బృందం యొక్క లాంఛన ప్రమాణ స్వీకారం జరిగాయి. అనంతరం బోర్డు పిన్నింగ్, వార్షిక ప్రణాళిక ఆవిష్కరణ జరిగాయి. ఈ మైలురాళ్లు సమాజ భాగస్వామ్యం, సేవ, నాయకత్వ అభివృద్ధిపై దృష్టి సారించిన విద్యార్థి నేతృత్వంలోని కార్యక్రమాల నూతన అధ్యాయానికి నాంది పలికాయి.
ఐరిస్ హైదరాబాద్ రోటరీ క్లబ్ సహకారంతో, గీతం హైదరాబాదులోని రొటరాక్ట్ క్లబ్, 'స్వార్థం కన్నా సేవ మిన్న' అనే రోటరీ నినాదాన్ని అనుసరించి, ఈ క్లబ్ విద్యార్థులలో స్వచ్ఛంద సేవ, జట్టు స్ఫూర్తి, సామాజిక బాధ్యత వంటి స్ఫూర్తినిపెంపొందించడానికి ప్రయత్నిస్తుంది.
ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, ఆతిథ్య విభాగం-క్యాంపస్ లైఫ్ డైరెక్టర్ అంబికా ఫిలిప్ తో పాటు, ఇతర విశిష్ట అతిథులు, రోటరీ, రోటరాక్ట్ సభ్యులు హాజరయ్యారు.
ఈ ప్రారంభోత్సవం, కొత్తగా నియమితులైన నాయకత్వ బృందానికి ఒక ఉజ్వలమైన యేడాదికి నాంది పలికింది. విద్యార్థులను బాధ్యతాయుతమైన నాయకులుగా, సమాజానికి చురుకైన భాగస్వాములుగా తీర్చిదిద్దడంపై ఇది నూతనంగా దృష్టి సారించింది.

నేడే - బహుజన సమాజ్ పార్టీ బలపరిచిన మునిసిపల్ చైర్మన్ అభ్యర్థి భ్రమరాంబ ఎన్నికల ప్రచారం ప్రారంభం

ఈ పోరాటం పదవి కోసం కాదు నగర పంచాయతీ లో పేదవారి బ్రతుకుల భవిష్యత్తు కోసం!
రాజకీయ గారడి నాయకుల చేతిలో మోసపోకుండా!
నగర పంచాయతీ ఓటర్ల ఆత్మగౌరవలను తాకట్టు పెట్టే నాయకుల నుండి!
మా నగర పంచాయతీలో నగర పంచాయతీ ఓటర్లను కాపాడుకుని!
రేపటి నగర అభివృద్ధి మా లక్ష్యముగా ఈ పోటీలో గెలవటమే మా ఆశయం!
బహుజన్ సమాజ్ పార్టీ చైర్మన్ అభ్యర్థికి మద్దతు దారుడు మెహర్ బాబా వాసం!

మన మహతి న్యూస్ : తిరువూరు అక్టోబర్.25
తిరువూరు మున్సిపాలిటీ చైర్మన్ అభ్యర్థిగా బహుజన సమాజ్ పార్టీ బలపరిచిన చైర్మన్ అభ్యర్థి కే.భ్రమరాంబ చైర్మన్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన విషయం అందరికీ తెలిసిందే. ఆదివారం సాయంత్రం 4,గంటలకు సుభాష్ చంద్రబోస్ సెంటర్ నందు గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలవేసి న అనంతరం ఎన్నికల ప్రచారం ప్రారంభిస్తామని భ్రమరాంబకు మద్దతుదారుడు దళిత సామాజికవేత,ఆంధ్రగ వెట్రి కళగం పార్టీ ఆశయ సాధన కర్త, తమిళనాడు బైక్ యాత్ర రథసారథుడు మెహర్ బాబా తెలిపారు. 4.గంటలకు సుభాష్ చంద్రబోస్ అంబేద్కర్ విగ్రహాల వద్దకు మీడియా మిత్రులు తోటి సామాజికవేత్తలు,బహుజన సమాజ్ పార్టీ అభిమానులు వచ్చి ఈ ప్రచార కార్యక్రమాల్లో పాల్గొని సహకరించవలసిందిగా మెహర్ బాబా కోరారు.

ఇద్దరు చిన్నారులను అనాథలుగా చేసి.. తల్లి మహేశ్వరి విషాదాంతం!

●ఆత్మహత్య ఏ సమస్యకూ పరిష్కారం కాదు.. కష్టాలను ధైర్యంగా ఎదుర్కోవాలి

మహబూబాబాద్ జిల్లా గార్ల మండలం సీతంపేట గ్రామంలో విషాదం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన మహేశ్వరి (21) వ్యవసాయ బావిలో మృతదేహమై కనిపించడం స్థానికంగా తీవ్ర విషాదాన్ని నింపింది. నాలుగేళ్ల క్రితం అదే గ్రామానికి చెందిన శేఖర్‌ను ప్రేమ వివాహం చేసుకున్న మహేశ్వరికి తొమ్మిది నెలల పాప శరణ్య, రెండేళ్ల కుమారుడు దేవాన్ష్ ఉన్నారు.

శుక్రవారం ఉదయం ఇంటి నుంచి బయటకు వెళ్లిన మహేశ్వరి తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు వెతకగా సాయంత్రం వ్యవసాయ బావిలో ఆమె మృతదేహం కనిపించింది. ఆమె మృతికి కారణాలు ఇంకా తెలియరాలేదు. మృతురాలి తల్లి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

చిన్నారుల భవిష్యత్తును తలచుకుంటే కన్నీళ్లు ఆగవు!

కన్ను తెరిచి లోకాన్ని పూర్తిగా చూడని తొమ్మిది నెలల పాప.. అమ్మ ఒడిలో పెరగాల్సిన రెండేళ్ల చిన్నారి.. తల్లి ప్రేమకు దూరమై విలపించే పరిస్థితి

హృదయాలను కలచివేస్తోంది. కుటుంబంలో ఎలాంటి సమస్యలు ఎదురైనా, మనసులో ఎన్ని బాధలు ఉన్నా క్షణికావేశంలో తీసుకునే నిర్ణయాలు జీవితాలను విషాదంలోకి నెట్టేస్తాయి. ముఖ్యంగా చిన్నపిల్లలు ఉన్న తల్లిదండ్రులు తమ నిర్ణయాల వల్ల పిల్లల భవిష్యత్తుపై పడే ప్రభావాన్ని ఒక్కసారి ఆలోచించాలి.

ఆత్మహత్య సమస్యలకు పరిష్కారం కాదు.. ధైర్యంగా ఎదుర్కోవాలి!

భార్యాభర్తల మధ్య మనస్పర్థలు, కుటుంబ కలహాలు, ఆర్థిక ఇబ్బందులు లేదా ఇతర వ్యక్తిగత సమస్యలు ఎదురైనప్పుడు నిరాశకు లోనుకాకుండా పరిష్కార మార్గాలను అన్వేషించాలి. బాధలను మనసులోనే దాచుకోకుండా నమ్మకమైన కుటుంబ సభ్యులతో, స్నేహితులతో పంచుకోవాలి. అవసరమైతే కౌన్సెలింగ్ లేదా నిపుణుల సహాయం తీసుకోవాలి.ఎలాంటి కష్టం ఎదురైనా జీవితం విలువైనదే. ఈ రోజు ఎదురైన సమస్యకు రేపు పరిష్కారం దొరకవచ్చు. కానీ ఆత్మహత్యతో తిరిగి రాని జీవితంతో పాటు, మనపై ఆధారపడిన వారి భవిష్యత్తు కూడా ప్రభావితమవుతుంది. అందుకే క్షణికావేశానికి లోనై ప్రాణాలు తీసుకునే నిర్ణయాలకు దూరంగఇలాంటి విషాద ఘటనలు మరో కుటుంబంలో చోటుచేసుకోకుండా ప్రతి ఒక్కరూ మానసిక ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలి. బాధల్లో ఉన్నవారిని నిందించకుండా వారి మాట వినాలి, వారికి అండగా నిలవాలి. ఆత్మహత్య ఆలోచనలు కలిగిన వారు ఒంటరిగా ఉండకుండా వెంటనే నమ్మకమైన వ్యక్తిని సంప్రదించి సహాయం పొందాలి.మహేశ్వరి మృతిపై పోలీసులు పూర్తి స్థాయి విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలి. ఆమె ఇద్దరు చిన్నారుల సంక్షేమం, భవిష్యత్తుపై సంబంధిత అధికారులు, కుటుంబ సభ్యులు ప్రత్యేక శ్రద్ధ చూపాలి.జీవితం ఒక్కటే.. సమస్యలు శాశ్వతం కావు. కష్టాలను ఎదిరించండి.. ఆత్మహత్యలకు దూరంగా ఉండండి.. మీ కోసం ఎదురుచూసే కుటుంబానికి అండగా నిలవండి.

విద్యార్థుల ప్రాణరక్షణకు 'యాంటీ సూసైడ్ సీలింగ్ ఫ్యాన్లు'!

●హాస్టళ్లలో స్ప్రింగ్ లోడెడ్ ఫ్యాన్ల ఏర్పాటు.. ఆత్మహత్యల నివారణకు వినూత్న ప్రయత్నం అభినందనీయం

●చిన్న చిన్న కారణాలకే నిండు ప్రాణాలు బలి.. విద్యాసంస్థలన్నీ ఈ విధానాన్ని అనుసరించాలి!

●విద్యార్థుల ప్రాణాలను కాపాడేందుకు సరికొత్త ఆలోచన.. గుజరాత్ యూనివర్సిటీ ఆదర్శప్రాయ నిర్ణయం!

నేటి సమాజంలో విద్యార్థినీ విద్యార్థులు, యువతీ యువకులు చిన్న చిన్న సమస్యలకే తీవ్ర మనస్తాపానికి గురై ఆత్మహత్యలకు పాల్పడుతున్న ఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయి. తల్లిదండ్రులు వాహనం కొనివ్వలేదనో, సెల్‌ఫోన్ ఇప్పించలేదనో, సినిమాలకు తీసుకెళ్లలేదనో కొందరు క్షణికావేశంలో ప్రాణాలు తీసుకుంటుండగా.. ప్రేమ వ్యవహారాలు, ప్రేమ వివాహాలకు పెద్దలు అంగీకరించకపోవడం, ప్రేమలో విఫలం కావడం వంటి కారణాలతో మరికొందరు బలవన్మరణాలకు పాల్పడుతున్నారు. ముఖ్యంగా హాస్టళ్లలో ఉరివేసుకుని విద్యార్థులు ప్రాణాలు కోల్పోతున్న ఘటనలు తల్లిదండ్రులను, విద్యాసంస్థల యాజమాన్యాలను కలవరపెడుతున్నాయి. ఈ నేపథ్యంలో విద్యార్థుల ఆత్మహత్యలను నివారించేందుకు గుజరాత్‌లోని వీర్ నర్మద్ సౌత్ గుజరాత్ యూనివర్సిటీ (వీఎన్ఎస్‌జీయూ) చేపట్టిన వినూత్న చర్య ఇప్పుడు అందరి దృష్టిని ఆకర్షిస్తోంది.

హాస్టల్ గదుల్లో 354 యాంటీ సూసైడ్ ఫ్యాన్లు

విద్యార్థుల భద్రతకు ప్రాధాన్యమిస్తూ వీఎన్ఎస్‌జీయూ తన హాస్టల్ గదుల్లో 354 స్ప్రింగ్ లోడెడ్ యాంటీ సూసైడ్ ఫ్యాన్లను ఏర్పాటు చేసింది. ఒక్కో ఫ్యాన్ ఏర్పాటుకు సుమారు రూ. 1,500 ఖర్చు చేసినట్లు సమాచారం. సాధారణ ఫ్యాన్లకు భిన్నంగా పనిచేసే ఈ పరికరాలు ప్రమాదకర పరిస్థితుల్లో ప్రాణనష్టాన్ని నివారించేందుకు రూపొందించారు. ఫ్యాన్‌పై 10 కిలోలకుపైగా బరువు పడినప్పుడు అందులోని స్ప్రింగ్ వ్యవస్థ విడుదలై ఫ్యాన్ కిందకు వేలాడుతుంది. అదే సమయంలో విద్యుత్ సరఫరా నిలిచిపోయేలా ఈ వ్యవస్థ పనిచేస్తుంది. దీంతో ఫ్యాన్‌కు ఉరివేసుకునే ప్రయత్నం జరిగినప్పుడు ప్రమాద తీవ్రతను తగ్గించే అవకాశం ఉంటుంది.

ఇతర విద్యాసంస్థలూ అనుసరించాలి

విద్యార్థుల ఆత్మహత్యలను అరికట్టేందుకు ఇటువంటి ముందస్తు భద్రతా చర్యలు ఎంతో అవసరం. హాస్టళ్లలో విద్యార్థుల భద్రత కోసం యాజమాన్యాలు ప్రత్యేక చర్యలు తీసుకోవడంతోపాటు, మానసిక ఒత్తిడికి గురవుతున్న విద్యార్థులను గుర్తించి వారికి కౌన్సెలింగ్ అందించాలి. పరీక్షల ఒత్తిడి, ప్రేమ వ్యవహారాలు, కుటుంబ సమస్యలు, ఆర్థిక ఇబ్బందులు వంటి అంశాలపై విద్యార్థులతో స్నేహపూర్వకంగా మాట్లాడే వాతావరణాన్ని కల్పించాలి. సమస్య ఏదైనా సరే పరిష్కారం ఉంటుందనే నమ్మకాన్ని వారిలో పెంపొందించాలి. గుజరాత్ యూనివర్సిటీ చేపట్టిన ఈ వినూత్న ప్రయత్నం అభినందనీయమని, దేశవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలలు, విశ్వవిద్యాలయాలు, వసతి గృహాలు ఇలాంటి భద్రతా చర్యలను పరిశీలించి అమలు చేయాలని పలువురు నెటిజన్లు అభిప్రాయపడుతున్నారు. అయితే యాంటీ సూసైడ్ ఫ్యాన్లు ఒక్కటే ఆత్మహత్యలను పూర్తిగా నివారించలేవు. భౌతిక భద్రతతోపాటు మానసిక ఆరోగ్యంపై శ్రద్ధ, సకాలంలో సహాయం, కుటుంబ సభ్యులు ఉపాధ్యాయుల తోడ్పాటు కూడా అత్యంత కీలకం.

ప్రాణం విలువైనది.. సమస్య ఏదైనా పరిష్కారం ఉంది!

క్షణికావేశంలో తీసుకునే నిర్ణయం ఒక కుటుంబానికి తీరని విషాదాన్ని మిగుల్చుతుంది. విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడం, సమస్యలను ధైర్యంగా ఎదుర్కొనేలా ప్రోత్సహించడం, అవసరమైనప్పుడు నిపుణుల సహాయం అందించడం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత. విద్యార్థుల ప్రాణరక్షణే లక్ష్యంగా గుజరాత్ యూనివర్సిటీ చేపట్టిన ఈ ప్రయత్నం ఇతర విద్యాసంస్థలకు స్ఫూర్తిగా నిలవాలని ఆశిద్దాం.

పోలియో రహిత ప్రపంచమే లక్ష్యంవికాస్ కాలేజీలో ప్రపంచ పోలియో దినోత్సవం నిర్వహణ

●టీకాలతోనే పోలియో నిర్మూలన సాధ్యం -- ప్రజల్లో అవగాహన పెంచాలి

ప్రపంచవ్యాప్తంగా పోలియో వ్యాధిని పూర్తిగా నిర్మూలించి, భావితరాలకు ఆరోగ్యకరమైన భవిష్యత్తును అందించడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని రోటరీ క్లబ్ ప్రతినిధులు పిలుపునిచ్చారు. ప్రపంచ పోలియో దినోత్సవాన్ని పురస్కరించుకుని అక్టోబర్ 24న రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో మహబూబాబాద్‌లోని వికాస్ కాలేజీలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా రోటరీ క్లబ్ అధ్యక్షుడు దూది కట్ల సత్యం, కోశాధికారి ముల్లంగి మోహన్ రెడ్డి, జిల్లా కమిటీ బాధ్యులు బిక్కి వెంకటేశ్వర్లు ప్రసంగిస్తూ పోలియో నిర్మూలనలో టీకాల ప్రాముఖ్యతను వివరించారు. పోలియో చిన్నారుల నాడీ వ్యవస్థపై ప్రభావం చూపి శాశ్వత అంగవైకల్యానికి దారితీసే ప్రమాదకరమైన అంటువ్యాధి అని పేర్కొన్నారు. అయితే, సమర్థవంతమైన టీకాల ద్వారా ఈ వ్యాధినినివారించవచ్చని తెలిపారు.

1988 నుంచి ప్రపంచవ్యాప్తంగా పోలియో కేసులు 99 శాతానికి పైగా తగ్గడం అంతర్జాతీయ స్థాయిలో చేపట్టిన టీకా కార్యక్రమాల విజయానికి నిదర్శనమని వివరించారు. రోటరీ ఇంటర్నేషనల్, ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌ఓ), యూనిసెఫ్, బిల్ అండ్ మెలిండా గేట్స్ ఫౌండేషన్ వంటి సంస్థలు పోలియో నిర్మూలన కోసం విశేష కృషి చేస్తున్నాయని గుర్తుచేశారు.

ప్రపంచ పోలియో దినోత్సవం సందర్భంగా వ్యాధి నిర్మూలనలో భాగస్వాములైన ఆరోగ్య కార్యకర్తలు, స్వచ్ఛంద సేవకులు, దాతల సేవలను వారు కొనియాడారు. ప్రతి చిన్నారికి పోలియో టీకాలు అందేలా తల్లిదండ్రులు బాధ్యత తీసుకోవాలని, టీకాలపై అపోహలను వీడి ఆరోగ్య సిబ్బంది సూచనలను పాటించాలని కోరారు. మశూచి తర్వాత మానవాళి నుంచి పూర్తిగా నిర్మూలించగల రెండో వ్యాధిగా పోలియోను నిలిపేందుకు ప్రపంచం కృషి చేస్తోందని, ఈ లక్ష్య సాధనకు ప్రజలందరి సహకారం అవసరమని రోటరీ క్లబ్ ప్రతినిధులు పేర్కొన్నారు. పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యత నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ బాధ్యులు బోనగిరి గిరిధర్ గుప్తా వల్లాల రమేష్ సతీష్ బోయినపల్లి సతీష్ తదితరులు పాల్గొన్నారు సమావేశానికి ముందు పలువురు వికలాంగులకు లంచ్ బాక్స్ లను క్లబ్ తరఫున పంపిణీ చేశారు

ప్రజాక్షేత్రంలో దూసుకెళ్తున్న కూటమి అభ్యర్థి రౌతు సతీష్

అడుగడుగున బ్రహ్మరథం పడుతున్న 42 వ డివిజన్ ప్రజలు

విజయనగరం42 డివిజన్లో కూటమి అభ్యర్థి రౌతు సతీష్ విస్తృత ప్రచారంలో ముందుకు సాగుతున్నారు. డివిజన్ పరిధిలో వివిధ ప్రాంతాల్లో పర్యటిస్తూ స్థానిక ప్రజలను కలుసుకుంటూ తన ప్రచారాన్ని మమ్మురం చేస్తున్నారు. ప్రజలతో నేరుగా మాట్లాడటం, స్థానిక సమస్యలను తెలుసుకోవడంపై దృష్టి సారిస్తూ రౌతు సతీష్ ప్రచార కార్యక్రమాలు కొనసాగిస్తున్నారు. ప్రతి ప్రాంతంలో ప్రజలను కలుస్తూ తన అభ్యర్థత్వాన్ని పరిచయం చేసుకుంటున్నారు 42వ డివిజన్లో రైతు సతీష్ ప్రచారం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంటుంది. ఎన్నికల వేల ఆయన నిర్వహిస్తున్న పర్యాటనలు, ప్రజలతో సమావేశాలు డివిజన్లో రాజకీయ సందడిని పెంచుతున్నాయి. కూటమి అభ్యర్థి రౌతు సతీష్ మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో కూటమి అభ్యర్థిగా జనసేన తరపున నాకు గాజు గ్లాస్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని, మేయర్ అభ్యర్థిగా తెలుగుదేశం పార్టీ నుండి అవనాపు భార్గవి సైకిల్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలో అభివృద్ధి పదంలో దూసుకుపోతుందని అభివృద్ధి ఇలాగే కొనసాగితే ప్రతి ఒక్కరు కూటమి ప్రభుత్వ అభ్యర్థులను గెలిపించుకోవాలని కోరారు. ఈ యొక్క కార్యక్రమంలో స్థానికులు, కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

నవంబర్ 8న దీపావళి.. 9న కేదారేశ్వర వ్రతాలు

●ఈ ఏడాది కొత్త నోములు, పడిపోయిన నోములు లేవు:

●శివశ్రీ సదానిరంజన్ సిద్ధాంతి

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం వల్లభాపురం గ్రామంలోని శ్రీ పశుపతినాథ్ దేవస్థానం అర్చకులు, వీరశైవ జంగమ ధూప దీప నైవేద్య అర్చక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివశ్రీ సదానిరంజన్ సిద్ధాంతి మాట్లాడుతూ ఈ ఏడాది దీపావళి పండుగను నవంబర్ 8వ తేదీ ఆదివారం జరుపుకోవాలని తెలిపారు.ఆదివారం ఉదయం ఆలయంలో మంగళహారతులు, దీపావళి పూజలు, ధనలక్ష్మి పూజలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. నవంబర్ 9వ తేదీ సోమవారం సంపూర్ణ అమావాస్య తిథి ఉన్నందున కేదారేశ్వర వ్రతాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ ఏడాది స్వాతి కార్తె లేనందున, సోమవారం సూర్యోదయ సమయానికి అమావాస్య తిథి, స్వాతి నక్షత్రం ఉన్నప్పటికీ కొత్త నోములు ప్రారంభించడానికి వీలులేదని, గతంలో మధ్యలో ఆగిపోయిన నోములను కూడా ఈ ఏడాది కొనసాగించరాదని వివరించారు.భక్తులు ఈ విషయాన్ని గమనించి పండుగ, వ్రతాల ఆచరణలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని శివశ్రీ సదానిరంజన్ సిద్ధాంతి సూచించారు.

జిల్లా పోలీస్ కార్యాలయం, మహబూబాబాద్ జిల్లా

●మహబూబాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ డా. శబరీష్, ఐపీఎస్

● ప్రజలకు పోలీస్ సేవలు నిరంతరం అందుబాటులో ఉండాలి

● పెండింగ్ కేసుల పరిష్కారం, దర్యాప్తు నివేదికలపై ప్రత్యేక దృష్టి సారించాలి

మహబూబాబాద్ జిల్లా ఎస్పీ డా. శబరీష్, ఐపీఎస్ శనివారం మహబూబాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా సందర్శించి తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది సంఖ్య, సిబ్బంది అందుబాటు, విధుల నిర్వహణ తీరును పరిశీలించారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులు, ప్రజలకు ఎల్లప్పుడూ పోలీస్ సేవలు అందుబాటులో ఉండాలని, వారి సమస్యలపై తక్షణమే స్పందిస్తూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సిబ్బందికి సూచించారు.

పోలీస్ స్టేషన్ రికార్డులు, సాంకేతిక వ్యవస్థల పరిశీలన

స్టేషన్‌లోని ఈ-కాప్స్ (వ-ఙ్రూూ) విభాగం, రైటర్స్ రూమ్‌ను ఎస్పీ పరిశీలించారు. క్రైమ్ అండ్ క్రిమినల్ ట్రాకింగ్ నెట్‌వర్క్ అండ్ సిస్టమ్స్ (జజుచీూ) పనితీరు, కేసులకు సంబంధించిన సమాచార నమోదు, రికార్డుల నిర్వహణపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.

పెండింగ్ కేసుల పరిష్కారానికి ప్రాధాన్యత

ఈ-సాక్ష్య (వ-ూఋఐంఝ్రఋ) వివరాల నవీకరణ, పెండింగ్ కేసులు, ఈ-సమ్మన్లు (వ-ూబఎఎశీఅం), ఎఫ్ఐఆర్‌లు, దర్యాప్తు నివేదికల తయారీ, సంబంధిత రికార్డుల నవీకరణ తదితర అంశాలపై ఈ-కాప్స్ రైటర్‌తో పాటు రూరల్ ఎస్ఐ పిల్లల రాజుతో ఎస్పీ చర్చించారు. కేసుల వివరాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నవీకరించాలని, పెండింగ్‌లో ఉన్న పనులను నిర్దేశిత సమయంలో పూర్తి చేయాలని, దర్యాప్తు ప్రక్రియలో నాణ్యతతో పాటు పారదర్శకత పాటించాలని ఆదేశించారు.

ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించడంతో పాటు, సాంకేతిక వ్యవస్థలను సమర్థవంతంగా వినియోగిస్తూ కేసుల దర్యాప్తు, రికార్డుల నిర్వహణలో నిర్లక్ష్యం లేకుండా విధులు నిర్వహించాలని జిల్లా ఎస్పీ సిబ్బందికి సూచించారు.

వెల్దుర్తి మండల జడ్పీటీసీ గా ఏకగ్రీవంగా ఎన్నికైన అంకమరావు

ఎమ్మెల్యే జూలకంటి కి ధన్యవాదాలు తెలియజేసిన అంకమరావు

మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండల జడ్పీటీసీ గా పట్లవీడు గ్రామ టీడీపీ సీనియర్ నాయకులు బత్తుల అంకమరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అంకమరావు తన నియామకానికి సహకరించిన మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

కాంగ్రెస్ ప్రభుత్వం హామీల అమలులో పూర్తిగా విఫలం

●దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్

కాంగ్రెస్ ప్రభుత్వం హామీల అమలులో పూర్తిగా విఫలం అని దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. శనివారం పీఏపల్లి మండలంలోని అంగడిపేటలోని పార్టీ కార్యాలయంలో నేనావత్ తండా, పోతిరెడ్డిపల్లి గ్రామాలకు చెందిన యువకులు దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరగా, ఆయన వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా రమావత్ రవీంద్ర కుమార్ మాట్లాడుతూ. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడేళ్లు పూర్తవుతున్నప్పటికీ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు. రైతులు, నిరుద్యోగులు, విద్యార్థులు, మహిళలు సహా అన్ని వర్గాల ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ అందించామని రవీంద్ర కుమార్ గుర్తుచేశారు. ప్రస్తుతం అనేక ప్రాంతాల్లో గంటల తరబడి విద్యుత్ కోతలు, ట్రిప్పులు, తక్కువ వోల్టేజీ సమస్యలతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. విద్యుత్ సరఫరా సక్రమంగా లేకపోవడంతో రైతులు మోటార్లను పంచుకుని సాగునీరు అందించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. కేసీఆర్ ప్రభుత్వం కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లోనూ రైతుబంధు పథకాన్ని కొనసాగించిందని, కాంగ్రెస్ ప్రభుత్వం రైతుబంధు విషయంలో ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయడం లేదని విమర్శించారు. రైతుబీమా విషయంలోనూ రైతులకు భరోసా తగ్గిందని అన్నారు. గతంలో రైతులకు అవసరమైన ఎరువులు అందుబాటులో ఉండేవని, ప్రస్తుతం యూరియా కోసం రైతులు గంటల తరబడి క్యూలైన్లలో నిలబడాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. డీఏపీ ధరల భారం కూడా రైతులను ఇబ్బందులకు గురిచేస్తోందని తెలిపారు. కరెంటు, సాగునీటి

సమస్యలకు ఎల్‌నినో వంటి కారణాలను చూపుతూ ప్రభుత్వం తన బాధ్యత నుంచి తప్పించుకోవడం సరికాదని రవీంద్ర కుమార్ అన్నారు. కృష్ణా నదిలో నీరు అందుబాటులో ఉన్నప్పటికీ కల్వకుర్తి ఎత్తిపోతల పథకంలోని మోటార్లను పూర్తిస్థాయిలో నడపడం లేదని ఆరోపించారు. ఏఎంఆర్, ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టుల విషయంలో ప్రభుత్వం చొరవ చూపాలని డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్‌లోని పలు ప్రాజెక్టులకు నీరు అందుతున్న సమయంలో తెలంగాణలోని సాగునీటి ప్రాజెక్టుల విషయంలో నిర్లక్ష్యం ఎందుకని ప్రశ్నించారు. నల్గొండ జిల్లాలోని యాదాద్రి పవర్ ప్లాంట్‌తో పాటు ఇతర విద్యుత్ కేంద్రాల్లో విద్యుత్ ఉత్పత్తి పరిస్థితిపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని కోరారు. విద్యార్థులు, నిరుద్యోగులకు ఇచ్చిన హామీలు ఏమయ్యాయి బీసీ, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు సకాలంలో విడుదల కాకపోవడంతో వారి చదువులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని రవీంద్ర కుమార్ అన్నారు. రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చి నిరుద్యోగులను నిరాశకు గురిచేశారని విమర్శించారు. విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయడంతో పాటు, నిరుద్యోగులకు ఇచ్చిన ఉద్యోగ హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో కంటి వెలుగు, కేసీఆర్ కిట్, బతుకమ్మ చీరలు, దళిత బంధు, గొర్రెల పంపిణీ వంటి పథకాలను అమలు చేశామని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం పలు సంక్షేమ పథకాల అమలులో జాప్యం జరుగుతోందని, కళ్యాణలక్ష్మి చెక్కులు కూడా లబ్ధిదారులకు సకాలంలో అందడం లేదని విమర్శించారు. ఆరు గ్యారెంటీలను పూర్తిస్థాయిలో అమలు చేయాలి. తెలంగాణలో వ్యవసాయం అభివృద్ధి చెందడానికి గతంలో కేసీఆర్ ప్రభుత్వం నిర్మించిన చెరువులు, చెక్‌డ్యామ్‌లు, సాగునీటి మౌలిక సదుపాయాలు కీలకంగా నిలిచాయని రవీంద్ర కుమార్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రకటించిన ఆరు గ్యారెంటీలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరాలని అన్నారు. గతంలో కేసీఆర్ ప్రభుత్వం అమలు చేసిన రైతుబంధు, పెన్షన్లు, 24 గంటల ఉచిత విద్యుత్ వంటి పథకాల కంటే మెరుగైన సంక్షేమ పథకాలను అమలు చేసి చూపించాలని, హామీలను అమలు చేయలేని పక్షంలో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి పాత రోజులు తిరిగి తెస్తామని చెప్పారని, ప్రస్తుతం ఎరువుల కోసం రైతులు క్యూలైన్లలో నిలబడటం, విద్యుత్ కోసం ఎదురుచూడటం వంటి పరిస్థితులు కనిపిస్తున్నాయని విమర్శించారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం బీఆర్ఎస్ పార్టీ నిరంతరం ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేస్తుందని రమావత్ రవీంద్ర కుమార్ స్పష్టం చేశారు. ఆరు గ్యారెంటీల అమలుతో పాటు ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీల సాధన కోసం పార్టీ పోరాటం కొనసాగిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వెల్గురి వల్లపు రెడ్డి, రెటినేని ముత్యపు రావు, కటికనేని మాధవ రావు, సర్పంచులు కూన్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి, రైనబోయిన శ్రీను, ఆడెపు నగేష్, దూదిపాల రాజేందర్ రెడ్డి, రమావత్ కిషన్, హన్మ నాయక్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు అర్వపల్లి నర్సింహ, తోటకూరి పరమేష్, బొడ్డుపల్లి మహేందర్, మద సుధాకర్ గౌడ్, తాళ్ల విష్ణు, వంగల కృష్ణా రెడ్డి, గోలి గిరి, ఎర్ర యాదగిరి, దేపావత్ నరేందర్, రమావత్ శ్రీను, నిమ్మ విష్ణువర్ధన్ రెడ్డి, లోకేష్, రమావత్ దామోదర్, గిరి, వెంకటేష్, అనిల్, శివ, తదితరులు పాల్గొన్నారు.

అఖిలపక్షం నుంచి ఈటల రాజేందర్, మల్లారెడ్డి వైదొలగాలి

●డంపింగ్ యార్డు సమస్యకు పరిష్కారం చూపని అఖిలపక్షంలో ఉండాల్సిన అవసరం లేదు -- సీపీఐ(ఎంఎల్) చంద్రపుల్లారెడ్డి పార్టీ కేంద్ర కమిటీ కార్యదర్శి షేక్ షావ

జవహర్‌నగర్ రాంకీ చెత్త డంపింగ్ యార్డు బాధిత ప్రజల పర్యావరణ పరిరక్షణ, జీవించే హక్కు, ఆరోగ్య భద్రత కోసం గత ఐదు నెలలుగా జవహర్‌నగర్ డంపింగ్ యార్డు ఎత్తివేత పోరాట కమిటీ (జేఏసీ) ఆధ్వర్యంలో చేపడుతున్న ఉద్యమానికి ప్రజల్లో పెరుగుతున్న మద్దతును సీపీఐ(ఎంఎల్) చంద్రపుల్లారెడ్డి పార్టీ కేంద్ర కమిటీ కార్యదర్శి షేక్ షావలి స్వాగతించారు. ప్రజల్లో పెరిగిన చైతన్యాన్ని చూసి ఎంపీ ఈటల రాజేందర్, ఎమ్మెల్యే మల్లారెడ్డి పోటీపడి ఆమరణ నిరాహార దీక్షలు, సన్నాహక సమావేశాల ప్రకటనలు చేయడాన్ని ఆయన స్వాగతించారు.

మే 4న, ఆ తర్వాత మే 24న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన అఖిలపక్ష సమావేశాల ద్వారా డంపింగ్ యార్డు పరిసర ప్రాంతాల ప్రజలకు ఎలాంటి పరిష్కారం లభించలేదని షేక్ షావలి విమర్శించారు. ప్రజా సమస్యకు పరిష్కారం చూపని అఖిలపక్షంలో కొనసాగాల్సిన అవసరం ఎంపీ, ఎమ్మెల్యేలకు లేదని, వెంటనే ఆ బాధ్యతల నుంచి వైదొలుగుతున్నట్లు ఈటల రాజేందర్, మల్లారెడ్డి ప్రకటించాలని డిమాండ్ చేశారు.

డంపింగ్ యార్డు తొలగింపు కోసం కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఏం చేయడానికైనా సిద్ధంగా ఉందని ఎంపీ ఈటల రాజేందర్ ప్రకటించిన నేపథ్యంలో, డంపింగ్ యార్డుకు కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి ఇచ్చిన కీలక అనుమతులను ఉపసంహరించుకునేలా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని కోరారు. ప్రజల ప్రత్యక్ష భాగస్వామ్యంతో ఉద్యమాన్ని బలోపేతం చేయడంతో పాటు, బాధిత ప్రజల్లో నెలకొన్న భయాలు, అపోహలను తొలగించేందుకు ఎంపీ, ఎమ్మెల్యేలు నిజాయితీగా కలిసి పనిచేయాలని సూచించారు.

లేనిపక్షంలో ప్రజా సమస్యపై వారికి ఉన్నది నిజమైన ప్రేమ కాదని, కేవలం రాజకీయ మైలేజీ కోసమే ప్రకటనలు చేస్తున్నారనే అభిప్రాయం ప్రజల్లో ఏర్పడే ప్రమాదం ఉందని స్పష్టం చేశారు. బాధిత ప్రాంతాల ప్రజలు ఏ పార్టీకి వ్యతిరేకం కాదని, అదే సమయంలో ఏ నాయకుడికీ ప్రత్యేకంగా అనుకూలం కాదనే విషయాన్ని ప్రజాప్రతినిధులు గుర్తించాలని అన్నారు.

ప్రస్తుతం రాజకీయాలకు అతీతంగా డంపింగ్ యార్డు ఎత్తివేతే స్థానిక ప్రజల తక్షణ అవసరమని, ఈ లక్ష్యంతో ముందుకు వస్తే ఎవరు నిరాహార దీక్ష చేపట్టినా ప్రజలు స్వాగతిస్తారని పేర్కొన్నారు. అయితే, విడివిడిగా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలను విభజించవద్దని హితవు పలికారు.

ధమ్మాయిగూడ జేఏసీ నుంచి జవహర్‌నగర్ ప్రజా హక్కుల పరిరక్షణ పోరాట కమిటీ వరకు, ప్రస్తుతం జవహర్‌నగర్ డంపింగ్ యార్డు ఎత్తివేత పోరాట కమిటీ (జేఏసీ) ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఉద్యమంలో భాగస్వాములైన వివిధ రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు, పౌర ప్రజాస్వామిక ఉద్యమ నాయకులు, మీడియా ప్రతినిధులతో కలిసి ఐక్య కార్యాచరణ రూపొందించాలని షేక్ షావలి కోరారు. ఎంపీ ఈటల రాజేందర్, ఎమ్మెల్యే మల్లారెడ్డి సంయుక్తంగా పనిచేస్తూ డంపింగ్ యార్డు ఎత్తివేత కోసం సమష్టి పోరాటానికి ముందుకు రావాలని డిమాండ్ చేశారు.

భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలి,

●రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు,

గోదావరి పుష్కరాలు- 2027 లో భాగంగా పుష్కర స్నానాలకు వచ్చే భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని విశ్వనాథ ఆలయాన్ని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు, మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్, మండల తహసిల్దార్ రఫతుల్లా, మార్కెట్ కమిటీ చైర్మన్ బానేష్, జిల్లా దేవాదాయ అధికారి రవి లతో కలిసి సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆలయ అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ హనుమంతరావు, మాట్లాడుతూ గోదావరి పుష్కరాలలో భక్తులకు అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం దాదాపు 2 వేల కోట్ల రూపాయలకు పైగా నిధులు మంజూరు చేసిందని, పుష్కర ఘాట్ల నిర్మాణం, ప్రధాన దేవాలయాల అభివృద్ధి, పునర్నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాలని తెలిపారు. రాష్ట్రంలోని ప్రధాన దేవాలయాల అభివృద్ధి కోసం ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు కేటాయించిందని తెలిపారు. బాసర ఆలయానికి 354 కోట్ల రూపాయలు కేటాయించగా, అందులో 324 కోట్ల రూపాయలు ప్రభుత్వ నిధులు కాగా, మిగిలిన సుమారు 30 కోట్ల రూపాయలు విరాళాల రూపంలో సమకూరనున్నాయని తెలిపారు. కాళేశ్వరం ఆలయానికి 198 కోట్ల రూపాయలు, దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచలం ఆలయానికి 276 కోట్ల రూపాయలు, ధర్మపురి ఉగ్ర నరసింహస్వామి ఆలయ నిర్మాణ, పునర్నిర్మాణ పనులకు 10 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. దేవాలయాల అభివృద్ధితో పాటు పుష్కర ఘాట్లు, ఇతర మౌలిక సదుపాయాల కల్పనకు సుమారు 1 వేయి కోట్ల రూపాయలు, ప్రధాన దేవాలయాల అభివృద్ధికి సుమారు 1 వేయి కోట్ల రూపాయలు కేటాయించడం జరిగిందని, కందకుర్తి, మంథని తదితర ప్రాంతాలలోని ఆలయాలు, ఘాట్ల అభివృద్ధి పనులను చేపట్టడం జరుగుతుందని తెలిపారు. దేవాలయాలలో ఇప్పటికే సుమారు 40 శాతం పనులు పూర్తయ్యాయని, మిగిలిన పనులను పుష్కరాల నాటికి పూర్తి చేసే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని తెలిపారు. టెండర్ల ప్రక్రియ పూర్తయిన పనులను కాంట్రాక్టర్లు ప్రారంభించారని, పనుల నాణ్యతపై ప్రత్యేక దృష్టి సాధించడం జరుగుతుందని తెలిపారు. జిల్లా కలెక్టర్లు వారానికొకసారి సమీక్షలు నిర్వహిస్తూ పనుల పురోగతిని పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. మంచిర్యాల జిల్లాలోని గూడెం గుట్ట ఆలయ అభివృద్ధికి 58 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని, అక్కడి రాతి నిర్మాణ పనుల కారణంగా కొన్ని పనులకు అదనపు సమయం పట్టే అవకాశం ఉన్నప్పటికీ, పుష్కరాల సమయంలో భక్తులకు దర్శనానికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. పుష్కర ఘాట్ల నిర్మాణానికి సంబంధించి తవ్వకం పనులు ప్రారంభమయ్యాయని, నీటిమట్టం ఎక్కువగా ఉన్న ప్రాంతాలలో పరిస్థితులకు అనుగుణంగా పనులు చేపడతామని తెలిపారు. భక్తుల భద్రత, సౌకర్యాలను దృష్టిలో ఉంచుకుని నిర్మాణాలను ప్రణాళికాబద్ధంగా పూర్తి చేస్తామని తెలిపారు. పుష్కరాల సందర్భంగా టెంట్ సిటీలు, పార్కింగ్ స్థలాలు, త్రాగునీరు, ఇతర మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేయడం జరిగిందని తెలిపారు. పోలీసు శాఖకు అవసరమైన బడ్జెట్ కేటాయించామని, ట్రాఫిక్ నియంత్రణ, జనసమూహాల నిర్వహణ కోసం ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో పాటు కృత్రిమ మేధస్సు ఆధారిత వ్యవస్థలను వినియోగించేందుకు ప్రణాళికలు రూపొందించడం జరుగుతుందని తెలిపారు. పుష్కరాల సందర్భంగా గోదావరి తీరంలోని ప్రధాన ఘాట్ల వద్ద గోదావరి హారతి నిర్వహించడంతో పాటు భక్తి, ఆధ్యాత్మికత ఉట్టిపడే సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. గోదావరి తీరంలోని 67 ఘాట్లకు కలిపి ప్రాథమిక అంచనాల ప్రకారం సుమారు 5 నుంచి 6 కోట్ల మంది భక్తులు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. పుష్కరాల సమయంలో తాత్కాలిక వసతి, ఇతర సౌకర్యాల ఏర్పాట్లకు సంబంధించి ప్రణాళికలు సిద్ధం చేయడం జరిగిందని తెలిపారు. 2027 జూన్ 26 నుంచి జూలై 7 వరకు జరగనున్న గోదావరి పుష్కరాలను విజయవంతం చేసేందుకు ప్రభుత్వం అన్ని విధాలా సన్నద్ధమవుతోందని తెలిపారు. పట్టణంలోని కాలేజ్ రోడ్డులో గల గోదావరి తీరం వద్ద పుష్కర ఘాట్ ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం చెన్నూర్ పట్టణంలోని గోదావరి తీరం వద్ద కొనసాగుతున్న పుష్కర ఘాట్ పనులను జిల్లా కలెక్టర్, చెన్నూర్ తహసిల్దార్ మల్లికార్జున్, మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్, చైర్మన్ పెద్దింటి పద్మ, మండల పరిషత్ అభివృద్ధి అధికారి అజ్మత్ అలీ లతో కలిసి పరిశీలించారు. పుష్కర ఘాట్ ఏర్పాటు పనులను నాణ్యత ప్రమాణాలతో త్వరగా పూర్తిచేయాలని అధికారులకు సూచించారు. మండల

సూరారం నుంచి బి జె పి రాష్ట్ర కార్యవర్గానికి తక్కళ్లపెల్లి సంపత్‌రావు

నాలుగు దశాబ్దాల రాజకీయ అనుభవానికి గుర్తింపు

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం సూరారం గ్రామానికి చెందిన తక్కళ్లపెల్లి సంపత్‌రావు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా నియమితులై బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎల్కతుర్తి మండలానికి రాష్ట్రస్థాయి పదవి దక్కడంపై బీజేపీ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు ఆధ్వర్యంలో సంపత్‌రావుకు రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా బాధ్యతలు అప్పగించినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. సుమారు నాలుగు దశాబ్దాల రాజకీయ అనుభవం కలిగిన ఆయన గతంలో ఒకసారి ఉపసర్పంచిగా, మరోసారి గ్రామ సర్పంచిగా పనిచేశారు. గ్రామస్థాయి నుంచి రాజకీయ ప్రస్థానాన్ని కొనసాగిస్తూ ప్రజాసేవలో తనదైన అనుభవాన్ని సంపాదించుకున్నారు.

సూరారం గ్రామానికి చెందిన నాయకుడికి రాష్ట్రస్థాయిలో పార్టీ బాధ్యతలు లభించడం పట్ల గ్రామస్థులు, బీజేపీ శ్రేణులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఆయన నియామకంతో సూరారం గ్రామానికి, ఎల్కతుర్తి మండలానికి గుర్తింపు లభించిందని పార్టీ నాయకులు పేర్కొన్నారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా బాధ్యతలు చేపట్టిన తక్కళ్లపెల్లి సంపత్‌రావుకు పలువురు బీజేపీ నాయకులు, కార్యకర్తలు అభినందనలు తెలియజేస్తున్నారు.

విద్యుత్ ఆదాలో భాగంగా పొదుపు చర్యలు : ఎంపీడీవో సంకీర్త్ .

రాబోయే రోజుల్లో 'ఎల్ నినో' ప్రభావం వల్ల ఉష్ణోగ్రతలు, విద్యుత్ కొరత ఏర్పడే అవకాశం ఉన్నందున, తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల మేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక మండల ప్రజా పరిషత్ కార్యాలయం ముందస్తు విద్యుత్ ఆదా చర్యలు చేపట్టిందని ఎంపీడీవో సంకిర్త్ ఒక ప్రకటన విడుదల చేశారు. దీనిలో భాగంగా ప్రభుత్వ కార్యాలయాలు, ప్రజా భవనాలలో ఏసీ లను అవసరాల నిమిత్తం వాడాలని , అవసరం లేని లైట్లు, ఫ్యాన్లు, కంప్యూటర్లను ఆపివేయాలని సూచించారు. ప్రతి ఆఫీసులో ఒక 'నోడల్ అధికారి'ని నియమించాలి. నీటి లీకేజీలను అరికట్టి, ట్యాంకులు నిండగానే పంపులను ఆఫ్ చేయాలని, అనవసరంగా మోటార్లు నడపరాదని పేర్కొన్నారు పగటిపూట వెలిగే వీధి దీపాలను గుర్తించి ఆపివేయాలి ఎక్కువగా ఎల్ ఈ డి లైట్లను వాడాలని తెలిపారు. స్టార్ రేటింగ్ ఉన్న సాధనాలు వాడాలని, వాడని సమయాల్లో ఛార్జర్లు, టీవీల స్విచ్ ఆఫ్ చేయాలని సూచించారు. పాఠశాలలు, అంగన్వాడీలులో సహజ గాలి, వెలుతురును ఉపయోగిస్తూ, బడి ముగిసే సమయానికి విద్యుత్ పరికరాలన్నీ బంద్ చేయాలన్నారు. సౌర విద్యుత్ ప్రోత్సాహం, ట్రాన్స్‌ఫార్మర్ లోడ్ నియంత్రణ, వాట్సాప్/గ్రామసభల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. గ్రామ పంచాయతీ కార్యదర్శులు తమ పరిధిలోని అనవసర విద్యుత్ వినియోగాన్ని గుర్తించి చర్యలు చేపట్టి ఎంపీడీవో కార్యాలయానికి నివేదిక సమర్పించాలని తెలిపారు.

సీఎం రేవంత్ మహారాష్ట్ర పర్యటన..

కేఆర్ఎంబీ సమావేశం వాయిదా

హైదరాబాద్: సోమవారం జరగాల్సిన కృష్ణా నదీ యాజమాన్య బోర్డు (ఖ=వీదీ) సమావేశం వాయిదా పడింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మధ్య కృష్ణా జలాల్లో వాటా, ఇతర అంశాలపై చర్చించేందుకు ఈ నెల 26న కేఆర్ఎంబీ 21వ సమావేశం ఏర్పాటు చేశారు. అయితే తుమ్మిడిహెట్టి విషయమై చర్చించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అదే రోజు ముంబయి వెళ్తున్నందున... తాము కూడా వెళ్లాల్సి ఉంటుందని, బోర్డు సమావేశానికి హాజరు కావడం వీలు కాదని తెలంగాణ ఇంజినీర్ ఇన్ చీఫ్ తెలిపారు. ఈ మేరకు ఆయన కేఆర్ఎంబీకి లేఖ రాశారు. సోమవారం తలపెట్టిన సమావేశం వాయిదా వేయాలని కోరారు. తెలంగాణ విజ్ఞప్తి మేరకు

పట్టణంలోని ప్రతి వార్డులో పసుపు(తెలుగుదేశం) జెండా రెపరెపలాడాలి : యొనుమల కేశవరెడ్డి

త్వరలో జరగబోయే స్థానిక మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో భాగంగా మాచర్ల పట్టణంలోని 30వ వార్డులో టిడిపి సీనియర్ నాయకులు యొనుమల కేశవరెడ్డి, మాచర్ల మున్సిపల్ ఛైర్మన్ అభ్యర్థి, వార్డు కౌన్సిలర్ అభ్యర్థి తరపున వార్డులో ఇంటింటికి ప్రచార కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డులోని ప్రజలతో ఆయన మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీ మాచర్ల మున్సిపల్ ఛైర్మన్ అభ్యర్థి యొనుమల సుష్మా కేశవ రెడ్డి, 30వ వార్డు కి చెందిన తెలుగుదేశం పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి అయిన షేక్ జానీ భాషా ను తమ అమూల్యమైన ఓటును సైకిల్ గుర్తు పై వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని వార్డులోని ప్రజలను కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటికి తిరుగుతూ మాచర్ల నియోజకవర్గం ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానంద రెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గం అభివృద్ధిలో

పరుగులు పెడుతుందని, ప్రతి ఇంటికి మంచినీటి కొళాయి అందిస్తారని ఆయన తెలిపారు. కూటమి ప్రభుత్వం అందిస్తున్న అనేక సంక్షేమ పథకాల గురించి, అభివృద్ధి, సంక్షేమం గురించి వార్డు లోని ప్రజలకు వివరిస్తూ ముందుకు సాగారు. అనంతరం కౌన్సిలర్ అభ్యర్థి అయిన షేక్ జానీ భాష ప్రచార కార్యక్రమంలో భాగంగా వార్డులోని గడపగడపకు ప్రజలతో చిరునవ్వుతో ఆప్యాయంగా పలకరిస్తూ ముందుకు సాగుతూ తమ అమూల్యమైన ఓటును సైకిల్ గుర్తుకు వేసి గెలిపించాలని కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో పల్నాడు జిల్లా పార్లమెంటరీ సెక్రెటరీ శాంతి నాయుడు, శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవస్థానం ట్రస్ట్ బోర్డు ఛైర్మన్ కొమెర అనంత రాములు, టిడిపి నాయకులు దుర్భాగుల ప్రసాద్, బూత్ ఇంచార్జి మస్తాన్ వలి, పట్టణ తెలుగుదేశం పార్టీ ముస్లిం మైనార్టీ మాజీ అధ్యక్షుడు షేక్ అబ్దుల్ రసూల్. షేక్ జాన్ అహ్మద్, మాజీ కౌన్సిలర్ నటువ రవి, నారాయణరెడ్డి, పట్టణ మాజీ అధ్యక్షురాలు కండె పార్వతి, బీసీ నాయకులు బాదం బాయ్, జనసేన నాయకులు షేక్ ఫారుక్, తదితరులు పాల్గొన్నారు.

ఈ నెల 27, 28 తేదీల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు

- పల్లపు ప్రాంతాల్లో నివసించేవారు సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలి
- మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్లొద్దు
- మొగల్తూరు ఎమ్మార్వో ఫరూక్



ఈ నెల 27, 28 తేదీల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మొగల్తూరు తహసీల్దార్ ఫరూక్ సూచించారు. భారత వాతావరణ శాఖ నివేదిక ప్రకారం తుపాను ప్రభావం, వర్షాల నేపథ్యంలో ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన హెచ్చరించారు.

బలహీనమైన ఇళ్లలో నివసించేవారు జాగ్రత్త!

భారీ వర్షాల కారణంగా ప్రమాదాలు చోటుచేసుకునే అవకాశం ఉన్నందున తాత్కాలిక నివాసాలు, బలహీనమైన నిర్మాణాల్లో ఉంటున్న ప్రజలు ముందస్తుగా వాటిని ఖాళీ చేసి సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని తహసీల్దార్ సూచించారు. వర్షాల సమయంలో పాత ఇళ్లు, శిథిలావస్థలో ఉన్న భవనాలు, ప్రమాదకర ప్రాంతాల్లో ఉండకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు.

మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లొద్దు

తుపాను ప్రభావం ఉండే అవకాశం నేపథ్యంలో మత్స్యకారులు సముద్రంలో చేపల వేటకు వెళ్లరాదని స్పష్టం చేశారు. వాతావరణ పరిస్థితులు అనుకూలించే వరకు సముద్ర ప్రయాణాలకు దూరంగా ఉండాలని సూచించారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

భారీ వర్షాల సమయంలో ప్రజలు అధికారుల సూచనలు తప్పనిసరిగా పాటించాలని, అత్యవసర పరిస్థితులు ఎదురైతే వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని తహసీల్దార్ ఫరూక్ కోరారు. వర్షాలు, తుపాను ప్రభావం నేపథ్యంలో ప్రజల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు.

కన్నుల పండుగగా శ్రీశ్రీశ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి ఊరేగింపు!

భవాని కాలనీలో భక్తిశ్రద్ధలతో నవరాత్రి ఉత్సవాల ముగింపు

నవరాత్రి ఉత్సవాల ముగింపు సందర్భంగా మొగల్తూరు భవాని కాలనీలో కొలువై ఉన్న శ్రీశ్రీశ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి ఊరేగింపు కన్నుల పండుగగా సాగింది. కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి నిర్వహించిన ఈ ఊరేగింపు భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. ప్రత్యేక అలంకరణ భక్తుల సందడి! నవరాత్రి ఉత్సవాల ముగింపు వేళ అమ్మవారిని ప్రత్యేక అలంకరణతో తీర్చిదిద్ది భక్తులకు దర్శనమిచ్చేలా ఏర్పాట్లు చేశారు. భక్తి శ్రద్ధలతో నిర్వహించిన అమ్మవారి ఊరేగింపులో స్థానికులు ఉత్సాహంగా పాల్గొన్నారు. అమ్మవారి నామస్మరణతో భవాని కాలనీలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. చిన్నారుల

వేషధారణ ప్రత్యేక ఆకర్షణ

గ్రామంలోని చిన్నారులు వివిధ వేషధారణలతో ఊరేగింపులో పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. చిన్నారుల సంప్రదాయ వేషాలు, వారి ఉత్సాహం చూపరులను ఆకట్టుకున్నాయి. నవరాత్రి ఉత్సవాల ముగింపు వేడుకలు భక్తుల ఆనందోత్సాహాల మధ్య ఘనంగా సాగాయి. కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాట్లు అమ్మవారి ఊరేగింపు విజయవంతంగా నిర్వహించేందుకు కమిటీ సభ్యులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. గ్రామస్తులు సహకారంతో ఉత్సవాలు భక్తి భావాన్ని చాటుతూ ఆహ్లాదకరంగా ముగిశాయి. ఈ వేడుకలు కాలనీలో పండుగ వాతావరణాన్ని నింపాయి.

సంప్రదాయాల పండుగ.. సద్దుల బతుకమ్మ

ఎడపల్లిలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

ఎడపల్లి: తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే సద్దుల బతుకమ్మ వేడుకలను ఎడపల్లిలో మహిళలు, ఆడపడుచులు సంప్రదాయబద్ధంగా జరుపుకుంటారు. దసరా అనంతరం వచ్చే సద్దుల బతుకమ్మ పండుగకు ప్రత్యేక ప్రాధాన్యత ఉంది. వివిధ రకాల రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి, ఆనందోత్సాహాల మధ్య వేడుకలు నిర్వహిస్తారు.

పుట్టింటికి వచ్చిన ఆడపడుచులు, అక్కాచెల్లెళ్లు, అన్నదమ్ములు, కుటుంబ సభ్యులు కలిసి ఈ వేడుకల్లో పాల్గొంటారు. బతుకమ్మల చుట్టూ చేరి సంప్రదాయ పాటలు పాడుతూ, ఆటపాటలతో సందడి చేస్తారు. మహిళలంతా ఐక్యంగా పాల్గొంటూ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల గొప్పతనాన్ని చాటిచెబుతారు.

ఎడపల్లిలో తరతరాలుగా వస్తున్న ఆచారాలను కొనసాగిస్తూ సద్దుల బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించడం విశేషం.

ఘనంగా జరిగిన ఐజేయూ సభ్యుడు గాడిపర్తి శ్రీనివాసరావు జన్మదిన వేడుకలు

ఆంధ్రజ్యోతి ఆర్ సి ఇంచార్జ్ గాడిపర్తి శ్రీనివాసరావు కు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన పాత్రికేయ మిత్ర బృందం

పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, మాచర్ల పట్టణంలో ఆంధ్రజ్యోతి ఆర్ సి ఇంచార్జ్, ఐజేయూ సభ్యుడు గాడి పర్తి శ్రీనివాసరావు జన్మదిన వేడుకలు నాగార్జునసాగర్ లో ఘనంగా జరిగాయి. ఈ వేడుకలో పలువురు మీడియా మిత్రులు, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా సహచర జర్నలిస్టులు పాల్గొని కేక్ కట్ చేసి గాడిపర్తి శ్రీనివాసరావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మీడియా మిత్రులు మాట్లాడుతూ, "జర్నలిజం రంగంలో గాడి పర్తి శ్రీనివాసరావు పలు దశాబ్దాలుగా సేవలందిస్తూ, నిజాయితీ, నిబద్ధతతో వార్తలను అందించడంలో తనదైన ముద్ర వేశారు. ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంలో ఎల్లప్పుడూ ముందుంటారు" అని కొనియాడారు.

వృత్తి పట్ల నిబద్ధత, నిజాయితీతో పనిచేస్తున్న ఆయన సేవలను ఈ సందర్భంగా సహచరులు అభినందించారు. పాత్రికేయ విలువలకు కట్టుబడి పనిచేస్తూ యువ జర్నలిస్టులకు ఆదర్శంగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. కార్యక్రమానికి పలువురు స్థానిక ప్రముఖులు, ఐజేయూ సభ్యులు, మీడియా ప్రతినిధులు హాజరై శుభాకాంక్షలు తెలిపారు.

ఘనంగా శ్రీశ్రీశ్రీ కనకదుర్గ అమ్మవారి ఊరేగింపు, నిమజ్జన కార్యక్రమం

పశ్చిమగోదావరి జిల్లా మొగల్తూరు గ్రామం కాయగూరల మార్కెట్లో వేంచేసి ఉన్న శ్రీ కనకదుర్గమ్మ వారి ఆలయం నందు శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవాలు అత్యంత వైభవంగా ముగిశాయి. ముగింపు సందర్భంగా ఉత్సవ కనకదుర్గ అమ్మవారి విగ్రహాన్ని ప్రత్యేక వాహనంలో ఉంచి శనివారం ఉత్సవ కమిటీ సభ్యులు ఘనంగా నిమజ్జన కార్యక్రమం జరిపారు. మొగల్తూరు గ్రామానికి చెందిన భక్తులు శ్రీ కనకదుర్గ అమ్మవారిని భక్తిశ్రద్ధలతో దర్శించుకుని నిమజ్జన కార్యక్రమంలో సాగనింపారు. ఈ కార్యక్రమంలో ఏర్పాటుచేసిన కుమారుల డ్యాన్సు భక్తులను గ్రామస్తులను పెద్ద ఎత్తున ఆకట్టుకున్నాయి.

ప్రపంచ పోలియో వ్యతిరేక దినోత్సవం

స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం వైద్యాధికారులు డాక్టర్ ఎమ్. శైలజ రాణి, డాక్టర్ వి. భవాని ల ఆధ్వర్యంలో 'ప్రపంచ పోలియో వ్యతిరేక దినోత్సవం' అవగాహన కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ భవాని మాట్లాడుతూ పోలియో వ్యాక్సిన్ కనుగొన్న శాస్త్రవేత్త జోనాస్ సాల్క్ జన్మదినమైన అక్టోబర్ 24న ప్రతిఏటా ఈ దినోత్సవాన్ని జరుపుకుంటామని తెలిపారు. పోలియో వల్ల పిల్లల్లో అంగవైకల్యం ఏర్పడుతుందని, పుట్టిన ప్రతి బిడ్డకూ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించి వైకల్యం బారిన పడకుండా కాపాడుకోవాలని కోరారు. అనంతరం ఆరోగ్య కేంద్ర సిబ్బంది "నిండు జీవితానికి రెండు చుక్కలు" అనే నినాదాలతో ప్లకార్డులు పట్టుకుని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎం పి హెచ్ ఈ ఓ వై.యస్. రాయుడు, పీహెచ్ఎన్ కె. ఆదిలక్ష్మి, కె. సుధాకర్, ఎన్. అనురాధ, స్టాఫ్ నర్స్ పి.నాగమణి, హెల్త్ అసిస్టెంట్లు పి.నందీష్, వి. సూర్య చంద్ర రావు, ఫార్మసీ ఆఫీసర్ ఎ. నగేష్, ఎంనో ఎస్. మాధురి, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మాచర్లలో తమ్మిశెట్టి ఏడుకొండలు ఆధ్వర్యంలో వైసీపీకి షాక్.. టీడీపీలో చేరిన 20 కుటుంబాలు

పల్నాడు జిల్లా మాచర్ల పట్టణంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. పట్టణంలోని 15వ వార్డుకు చెందిన 20 కుటుంబాలు వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరాయి. 15వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి తమ్మిశెట్టి ఏడుకొండలు ఆధ్వర్యంలో ఈ చేరికల కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా మాచర్ల పట్టణ టీడీపీ అధ్యక్షుడు కెమెర దుర్గారావు ముఖ్య అతిథిగా హాజరై, పార్టీలో చేరిన వారికి పసుపు కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వ ప్రజా రంజక పాలన, అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై వీరంతా టీడీపీ లో చేరినట్లు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జమలయ్య కనక రాజేంద్రప్రసాద్ శ్రీనివాసరావు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆచంటలో రాజకీయవేడి పోటీకి సై అంటున్న తోటి కోడళ్ళు

ఒకే పార్టీ నుంచి ఇద్దరు మహిళలు.. ఒకే లక్ష్యంతో రాజకీయ బరిలోకి!

పశ్చిమగోదావరి జిల్లా ఆచంట నియోజకవర్గంలో పెద్దమల్లం గ్రామంలో రాజకీయ సమీకరణాలు ఆసక్తికరంగా మారుతున్నాయి. ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు తోటి కోడళ్లు పెద్ద మల్లం గ్రామం నుంచి ఎంపీటీసీ అభ్యర్థులుగా వేరువేరు పార్టీల నుంచి ఎన్నికల బరిలో నిలవడం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. రాజకీయ నేపథ్యం ఉన్న కుటుంబానికి చెందిన ఈ ఇద్దరు మహిళలు తమ రాజకీయ భవిష్యత్తు కోసం పోటీ పడుతుండటం ఆసక్తిని రేకెత్తిస్తోంది. ఒకరు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీతో, మరొకరు జనసేన పార్టీతో రాజకీయంగా ముందుకు సాగడం లోకల్ సమరంలో ప్రాధాన్యత సంతరించుకుంది.

కుటుంబ బంధం ఒకవైపు.. రాజకీయ పోటీ మరోవైపు!

సాధారణంగా కుటుంబ సభ్యులు ఒకే రాజకీయ పార్టీకి మద్దతుగా నిలుస్తుంటారు. అయితే ఆచంటలో మాత్రం ఒకే కుటుంబానికి చెందిన తోడికోడళ్లు వేర్వేరు పార్టీల వైపు నిలవడంతో రాజకీయ వాతావరణం వేడెక్కినట్లు కనిపిస్తోంది. కుటుంబ సంబంధాలు ఎలా ఉన్నప్పటికీ, రాజకీయంగా తమదైన గుర్తింపు సంపాదించుకోవాలనే ప్రయత్నం ఈ పరిణామంలో కనిపిస్తోంది.

మహిళా నేతల మధ్య పోటీపై ఆసక్తి

స్థానిక రాజకీయాల్లో మహిళల పాత్ర పెరుగుతున్న నేపథ్యంలో, ఈ ఇద్దరు మహిళల రాజకీయ ప్రయాణం ప్రాధాన్యత సంతరించుకుంది. వీరి రాజకీయ నిర్ణయాలు, ప్రజల్లో ఉన్న ఆదరణ, ఆయా పార్టీల మద్దతు భవిష్యత్తులో ఎలాంటి ప్రభావం చూపుతాయన్నది ఆసక్తికరంగా మారింది. ఆచంట రాజకీయాల్లో ఈ తోటికోడళ్ల పోటీ ఎలాంటి మలుపులు తిరుగుతుంది కుటుంబ బంధాలు రాజకీయాలపై ప్రభావం చూపుతాయా? లేక రాజకీయ

కామెంట్ చేసే హక్కు వాళ్లకు ఎవరిచ్చారు?: కృతి సనన్

మహిళలపై జరుగుతోన్న ట్రోలింగ్, లింగ వివక్షపై బాలీవుడ్ నటి కృతి సనన్) తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కరీనా కపూర్ ఖాన్ వ్యాఖ్యాతగా వ్యవహరిస్తోన్న 'వాట్ విమెన్ వాంట్' షోలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇటీవల ఓ ప్రకటనలో తాను ధరించిన దుస్తులు జాతీయ స్థాయిలో చర్చనీయాంశం కావడంపై కృతి స్పందించారు. "సాధారణంగా నేను ట్రోల్స్‌ను అస్సలు పట్టించుకోను. విమర్శలు చేసేవారికి అనవసరమైన ప్రాధాన్యం ఇవ్వడం నాకు ఇష్టం ఉండదు. అయితే, ఆ రోజు (రాఖీ యాడ్‌లో) నేను వేసుకున్న డ్రెస్ ఇంత వివాదం సృష్టిస్తుందని అనుకోలేదు. ఏకంగా ఆరుగురు కూర్చుని చేసే ప్రైమ్‌టైమ్ న్యూస్ ప్యానెల్ చర్చగా మారింది. అది చూసి నేను షాక్ అయ్యా. 'అసలు నా చుట్టూ ఏం జరుగుతోంది' అని అనిపించింది. అందుకే, గట్టిగా స్పందించక తప్పలేదు" అని కృతి వివరించారు.మహిళలు ఎలాంటి దుస్తులు ధరించాలనేది పూర్తిగా వారి ఇష్టమేనని కృతి స్పష్టం చేశారు. "ఇది కేవలం నా సమస్య మాత్రమే కాదు. చాలా మంది అమ్మాయిలు ఇలాంటి ట్రోలింగ్‌ను ఎదుర్కొంటున్నారు. చిన్న చిన్న విషయాలకే మహిళలను టార్గెట్ చేయడం ఇటీవల బాగా పెరుగుతోంది. లావుగా ఉన్నా, సన్నగా ఉన్నా, పొట్టిగా ఉన్నా.. ఇలా ప్రతిదానికీ కామెంట్లు చేసేవాళ్లు ఎక్కువయ్యారు. కొంచెం బరువు పెరిగితే గర్భవతా? అని అడుగుతారు" అని నటి అసహనం వ్యక్తం చేశారు.సోషల్ మీడియాలో వస్తోన్న నెగెటివిటీని చూసి కామెంట్ సెక్షన్ ఆఫ్ చేయమని తన సోదరి సలహా ఇచ్చినట్లు కృతి ఈ సందర్భంగా తెలిపారు. "అలా ఎందుకు చేయాలి? ఎవరికో భయపడి మనం ఎందుకు వెనక్కి తగ్గాలి? మన గురించి కామెంట్ చేసే హక్కు వాళ్లకు ఎవరిచ్చారు?" అని నటి ప్రశ్నించారు. ఆమె మాటలతో కరీనా ఏకీభవించారు. పిజ్జా, పాస్తా తిన్నాక కనిపించే చిన్నపాటి మార్పులకూ జనం ముందు వివరణ ఇచ్చుకోవాల్సిన పరిస్థితి వచ్చిందని కరీనా అన్నారు. ఈ ట్రోలింగ్‌పై కృతి స్పందించిన తీరు ప్రశంసనీయమని కరీనా అభినందించారు.

ఆ సినిమాలు చేయడానికి కారణమిదే: యశ్

భారతీయ సినిమాను ప్రపంచ స్థాయికి తీసుకెళ్లడమే తన లక్ష్యమని కన్నడ స్టార్ యశ్ తెలిపారు. భారీ బడ్జెట్ చిత్రాలు తెరకెక్కించేందుకు తనకు అవకాశం ఉందని, దాన్ని సద్వినియోగం చేసుకుంటూ కన్నడతో పాటు దక్షిణాది, భారతీయ సినిమాను ప్రపంచ ప్రేక్షకులకు పరిచయం చేయాలనుకుంటున్నట్లు ఆయన వెల్లడించారు. గతంలో ఎక్కువగా ప్రేమకథల్లో నటించిన యశ్.. ఇప్పుడు కేవలం భారీ బడ్జెట్ సినిమాలపైనే ఎందుకు దృష్టి పెడుతున్నారో నటి సాయిపల్లవికి వివరించారు. ఈ ఆసక్తికరమైన విషయాన్ని ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన 'రామాయణ' మూవీ ప్రమోషనల్ ఈవెంట్‌లో సాయిపల్లవి అభిమానులతో పంచుకున్నారు."మీరు మళ్లీ చిన్న, అందమైన ప్రేమకథా చిత్రాలు చేస్తారా?" అని ఓ సందర్భంలో తాను యశ్‌ను అడిగానని సాయిపల్లవి తెలిపారు. దానికి యశ్ బదులిస్తూ.. "నాకు ఇప్పుడు భారీ సినిమాలు చేసే అవకాశం వచ్చింది. అందుకే పెద్ద బడ్జెట్ సినిమాలు చేస్తున్నా. భారతీయ సినిమా స్థాయిని ప్రపంచానికి తెలియజేయాలన్నదే నా లక్ష్యం" అని చెప్పినట్లు ఆమె వెల్లడించారు.'కేజీఎఫ్' కంటే ముందు యశ్ కన్నడలో 'గూగ్లీ', 'మిస్టర్ అండ్ మిసెస్ రామాచారి', 'కిరాతక' లాంటి ప్రేమకథలు, కుటుంబ కథా చిత్రాలు చేశారు. ఆ తర్వాత ప్రశాంత్ నీల్ తెరకెక్కించిన 'కేజీఎఫ్-1', 'కేజీఎఫ్-2' భారీ విజయాలతో ఆయన కెరీర్ పూర్తిగా మారిపోయింది. ప్రపంచవ్యాప్తంగా ఆ సినిమా రూ.1,200 కోట్లకు పైగా వసూళ్లు సాధించడంతో యశ్ పాన్ ఇండియా స్టార్‌గా ఎదిగారు. ఇటీవల గీతూ మోహన్‌దాస్ దర్శకత్వంలో 'టాక్సిక్' అనే భారీ సినిమాలో ఆయన నటించారు. ప్రస్తుతం రూ.4,000 కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కుతున్న 'రామాయణ' లో నటిస్తూనే, సహ నిర్మాతగానూ వ్యవహరిస్తున్నారు.ఇక, నితేశ్ తివారీ దర్శకత్వంలో రూపొందుతున్న 'రామాయణ' నవంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఈ సినిమాలో రాముడిగా బాలీవుడ్ నటుడు రణ్‌బీర్ కపూర్, సీతగా సాయిపల్లవి నటిస్తున్నారు. రావణుడి పాత్రలో యశ్ కనిపించనున్నారు.

మా తార... రుక్మిణి

అందం, అభినయంతో వైవిధ్యమైన పాత్రల్లో నటిస్తూ కుర్రకారుని ఆకట్టుకుంటున్నారు కథానాయిక రుక్మిణీ వసంత్. ఇటీవలే 'టాక్సిక్' చిత్రంలో కనిపించారు. ప్రస్తుతం వరుస చిత్రాలతో బిజీగా ఉన్న ఆమె మరో క్రేజీ ప్రాజెక్టుతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ఈ నేపథ్యంలో "మేము మా తారని కనిపెట్టాం. మీరు కూడా మా తారని కలవండి" అనే క్యాప్షన్‌తో తన పాత్రని పరిచయం చేస్తున్న ఒక ప్రోమో వీడియోను సామాజిక మాధ్యమాల వేదికగా పంచుకున్నారు రుక్మిణి. 'ఒకే ఒక జీవితం' సినిమాతో ప్రేక్షకుల్ని మెప్పించిన ఎస్.ఎస్.శ్రీకార్తీక్ దర్శకత్వంలో రూపొందుతున్న ఓ చిత్రంలో రుక్మిణి ప్రధాన పాత్ర పోషిస్తున్నారు. ఈ చిత్రాన్ని సిరుని సినీ కార్పొరేషన్, మ్యాడ్‌బాయ్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్ సంస్థలు సంయుక్తంగా నిర్మిస్తున్నాయి.

Printed, Published & Owned by Boda prakash s/o krishna h.no 3-2 satyanarayana puram Edulapuram khammam rural Telanagana 507003 , Printed at sunday web serives , H.NO 1-17 18 , Svn Colony, Edulapuram, khammam rural Telanagana 507003, EDITOR : Boda prakash PH : 9000005078 & 9133935333 , RNI. NO TGTEL/26/A0372. EMAIL: manamahati@gmail.com